

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 29-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 55 రూ॥ 6.00






# 3లక్షలు మీకు.. 1లక్ష మాకు?

## స్కీమ్ రాకముందే స్కామ్ రెడీ!?

### ఏ మరణమైనా సరే వడదెబ్బ కింద నమోదు చేస్తాం? మా వాటా మేం తీసుకుంటాం!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888






## విలేజ్ సెక్రటరీ నుంచి మొదలు, ఆశా వర్కర్లు, డాక్టర్లు, పోలీస్ లు, తహసీల్దార్లు వాటా దారులు!

### వడ దెబ్బ స్కీమ్ లో మరణానికింత అని ముందే లెక్కలు వేసుకుంటుంటున్నారు?

- స్కీమ్ లో స్కాంకు మార్గం వేస్తున్నారు!
- సర్కారుకే సున్నం పెట్టే లాలూచికి అధికారులు సిద్ధమయ్యారు?
- లంచం లేకుండా ఏ పని కాదని ఇందులో కూడా నిరూపిస్తున్నారు?

### శవాల మీద పేలాలకు కక్కుర్తి పడుతున్నారు?

- వడ దెబ్బ స్కీంలో మీకేంత, మాకెంత!
- అధికారులు, లబ్ధిదారుల కుటుంబాలతో చేసుకుంటున్న ఒప్పందాలు?

### బైటకు పొక్కితే రూపాయి రాదని బెదిరింపులు?

- లబ్ధిదారుల కుటుంబానికి మూడు లక్షలు.. అధికారులకు లక్ష?
- మరణించిన వారిని గుర్తించినందుకు వాటాలు!



## పల్లెల్లో వడ దెబ్బకన్నా గుడుంబా దెబ్బ మరణాలు ఎక్కువ!

### పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా?

- ఉపాధి హామీ పనిచేసే వారిలో గుడుంబా సేవించేవారు వుంటారు!
- ఉపాధి హామీ తో వచ్చే డబ్బుతో లిక్కర్ కొనుక్కోలేరు!
- తక్కువ ధరకు వచ్చే గుడుంబా సేవిస్తుంటారు!

### గుడుంబా మోతాదుకు మించితే మరణిస్తారు!

- నిద్రలోనే ప్రాణాలు వదిలేస్తారు!
- పల్లెల్లో గుడుంబా మరణాలు పెరుగుతున్నాయి?

### ఆ మరణాలను వడ దెబ్బ స్కీమ్ లో చేర్చుతున్నారు!?

- పేద కుటుంబాలకు ఆసరా పేరుతో అధికారులు దోచుకునే ఎత్తుగడ వేస్తున్నారు!

### ప్రభుత్వ స్కీమ్ లక్ష్యానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారు!

### నిజమైన వడ దెబ్బ బాధితులు కూడా అధికారులకు పంచక తప్పడం లేదు!

- అధికారుల వాటాల కోసం ప్రభుత్వ లక్ష్యాన్ని నిరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు!

హైదరాబాద్, నేటిధాత్రి:

చెట్టు పెట్టకముందే కాయలు అమ్ముకునే దళారులు మోపైంద్రు. ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం పథకాలు తీసుకొస్తే కొంత మంది లంచావతారులైన అదికారులు దిగమింగేందుకు వాటాలు తీసుకుం టున్నారు. శవాల మీద పేలాలు ఏరుకునేం దుకు కూడా వెనుకాడని కొంత మంది లంచ గొండులు అశుద్ధం తినేందుకు కూడా వెనుకాడడం లేదు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రతి పనికి లంచాలు తింటూ, ప్రజలను అనేక మంది అదికారులు పీక్కు తింటు న్నారు. ఇలా పీనుగలను కూడా పీక్కు తినేలా కొంత మంది అది కారులు తయారైతున్నారు. ఇప్పుడు తాజాగా ప్రభుత్వం స్కీం ప్రకటిం చిందో లేదో, అప్పుడే ఎలా స్కాం చేయొచ్చు? ఎలా వాటాలు పంచు కోవచ్చన్నదానిపై లెక్కలేసు కుంటున్నారు. నోట్లు లెక్కపెట్టు కునేందుకు సిద్దమౌ తున్నారు. ఏ రకంగా రూపాయి దొరుకు తుందా? అని ఆలోచనలు చేస్తు న్నారు. తాజాగా రాష్ట్రం ప్రభు త్వం వడ దెబ్బతో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాన్న సంకల్పంతో ముందుకొచ్చింది. వారి కుటుంబాలు వీదిన పడకుండా, వారి జీవితాలు ఆగం కాకుండా వుండాలన్న లక్ష్యంతో వడ దెబ్బ సోకి చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 4లక్షలు ఆర్దిక సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. అలాంటి ఒక మంచి పథకంలో కూడా ఎలా లంచాలు తీసుకోవాలో అనేదానిపై స్కెచ్ వేసుకొని కూర్చున్నారు. ఒక వ్యక్తి వడ దెబ్బతో చనిపోతే ఆ గ్రామ కార్యదర్శి నిర్ధారిస్తూ లెటర్ రాస్తారు.

ఆ విషయాన్ని దృవీకరించేందుకు తహసిల్దార్ సంతకం చేయాల్సి వుంటుంది. ఈ లోగా ఆశా వర్కర్‌లు వివరాలు సేకరిస్తారు. ప్రభుత్వ వైద్యుడు ఫోస్టు మార్టం చేసి, డెత్ సర్టిఫికెట్ ఇస్తారు. అందుకోసం పోలీసు యంత్రాం గం సహకారం ఇస్తుంది. ఇదంతా ఒక ప్రాసెస్. ఈ ప్రాసెస్ పూర్తి కావాలంటే వచ్చే నాలుగు లక్షల్లో అందరూ కలిసి ఒక లక్ష తీసుకునేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అలా వడదెబ్బతో చనిపో యిన వ్యక్తుల కుటుంబాలకు చెందిన బాధితులను ముందుగా గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వడ దెబ్బ సోకి చనిపోయిన వారి కుటుంబ సభ్యులు కూడా గ్రామపంచాయితీకి దరఖాస్తులు కూడా చేసుకోవడం జరుగుతోంది. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబానికి ఆసరాగా నిలవాలని ప్రభుత్వం ఎంతో ఉదారంగా ఒక మంచి సామాజిక కార్యక్రమం చేపడితే అందులోనూ లంచాలు తీసుకోవడం అదికారులు సిద్దం కావడాన్ని జనం ఛీ కొడుతున్నారు. లంచం లేకుండా ఏపని చేయమని కొంత మంది అదికారులు ఇక్కడ కూడా తమ చేతి వాటం, నైజం చూపిస్తున్నారు. అయితే ఇక్కడ కొన్ని సహజ మరణాలను, గుడుంబా సేవించి మరణించిన వారి పేర్లు నమోదు చేస్తున్నారు. సహజంగా ఇలాంటి పథకాలు వచ్చినప్పుడు గ్రామంలోని పెద్దలు వారి కుటుంబాలను ఆదుకునే ఆలోచనలో భాగంగా వడదెబ్బ మరణంగా రికార్డులు చేస్తుంటారు. ఇలాంటి మరణాలు బాధిత కుటుంబాలకన్నా, ప్రభుత్వ ఉద్యోగులకు వరమైపోతున్నాయి. తెలంగాన పల్లెలో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. ఎక్కడ చూసినా గుడుంబా తయారీలు, అమ్మకాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాలలో ఈ గుడుంబా తయారీ, అమ్మకాలు ఎక్కువగా సాగుతున్నాయి. అసలే ఎండా కాలం. ప్రతి రోజు ప్రజలు ఉపాధి హామీ పథకం పనికి వెళ్తుంటారు. అందులో గుడుంబా అలవాటు వున్న వారు చాల మంది వుంటారు. వాళ్లు ఉపాది హామీ పథకం పని పూర్తయిన తర్వాత ఇంటికి వెళ్తూ గుడుంబాకొనుక్కొని తాగుతుంటారు. ఎండలో పని చేసి అలసిపోయిన వ్యక్తులు కొంత మంది సహజంగా లిక్కర్ సేవించడం చూస్తూనే వుంటాం. లిక్కర్ అలవాటు వున్న వాళ్లు కూడా వుంటారు. అయితే ఉపాది హామీ పనికి ద్వారా వచ్చేది ఖరీదైన లిక్కర్ కొనుగోలు చేసుకోలేరు. అదే సమయంలో తక్కువ ధరకు దొరికే గుడుంబాకు అలవాటు పడతారు. అలా అలవాటు వున్న గుడుండా నిత్యం సేవించి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. ఉదయం , సాయంత్రం రెండు పూటలా గుడుంబాను సేవించేవారు చాలా మంది వుంటారు. రాత్రి పూట కాస్త గుడుంబా మోతాదుకు మించి సేవిస్తే మరణాలు కూడా సంభవిస్తుంటాయి. అలాంటి మరణాలు కొన్ని సంబవిస్తున్నాయి. ప్రభుత్వం వడదెబ్బ కారణంగా చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను ఆదుకునే పథకంలో గుడుంబా సేవించి మరణించిన వారి పేర్లు నమోదు చేయడానికి, వారికి పరహారం అదించేందుకు అదికారులు వారి కుటుంబ సభ్యులతో బేరాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ. నాలుగు లక్షల రూపాయల్లో అందరూ కలిసి లక్ష పంచుకునేలా పథకం వేస్తున్నారు. అయితే ఇక్కడ మరో విచిత్రమైన విషయం ఏమిటంటే అధికారులు ఏర్పాటు చేస్తున్న సమీక్ష సమావేశాల్లో ప్రభుత్వం ఆరు లక్షల వరకు కూడా పరిహారం చెల్లించే అవకాశంవుందని కూడా ప్రకటిస్తున్నారట. ప్రభుత్వం రూ. 4లక్షలు ప్రకటించింది. కాని అధికారులు ఆరు లక్షల వరకు రావొచ్చని మృతుల కుటుంబాలకు చెందిన వారికి అధికారులు చెబుతున్నారట. సహజంగా వేదనలో వున్న కుటుంబాలు తమ జీవితాలు బాగుపడతాయన్న ఆలోచనలో అధికారులు అడిగిన కాడికి ఒప్పుకుంటూ సంతాకాలు చేస్తున్నారని సమాచారం. అదికారులు ఇలాంటి ఒప్పందాలు చేసుకుంటున్నట్లు ఎవరికైనా చెప్పినా వచ్చే పరిహారం కూడా రాకుండా చేస్తామని బెదిరిస్తున్నారని తెలుస్తోంది. పరిహారం అందిన తర్వాత కాకుండా ముందే పేర్లు నమోదు చేసుకున్న కుటుంబాలు లక్ష రూపాయలు చెల్లిస్తేనే ఫైల్ ముందుకు వెళ్తుందని కూడా చెబుతున్నారని సమాచారం. ఓ వైపు పట్టెడు దుఖంతో వున్న కుటుంబాలు వచ్చే మూడు లక్షల కోసం రూ. లక్ష అప్పులు చేసి చెల్లిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. పైగా గ్రామాల్లో ఇటీవల ఎవరు చనిపోయారన్న వివరాలు కూడా అదికారులు సేకరిస్తున్నారు? అత్యంత సహజ మరణాలు తప్ప, ఏ రకమైన మరణమైనా సరే సమాచారం ఇస్తే, వడ దెబ్బ కింద పేర్లు నమోదు చేస్తామని కూడా ఇతరులకు చెబుతున్నారని తెలుస్తోంది. అందుకోసం గ్రామ సెక్రెటరీలకు మౌఖిక సమాచారం అందిస్తున్నారని చెబుతున్నారు. అలా గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలో మరణించిన వారి వివరాలను, అదికారులకు పంపిస్తున్నారు. మొత్తం మీద బేరాల మీద బేరాలతో వడ దెబ్బ పరిహారం కూడా తినేందుకు అదికారులు వెనుకాడడం లేదు. మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారు. కాని ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం అందించి ఆ కుటుంబాలకు మేలు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వం దీనిపై సిరియస్‌గా దృష్టి పెట్టాల్సి వుంది. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం మధ్యలోనే ఆగిపోకుండా, దళారులు మేయకుండా, నిజమైన లబ్ధిదారులు నష్టపోకుండా వుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వంలో దళిత బంధు విషయంలో కూడా అదికారులు ఇలాగే చేసి, ఆ పథకం నీరుగారిపోయేలా చేశారు. ప్రభుత్వం కేటాయించిన దళిత బందు నిధులు లబ్దిదారులతో సమానంగా వాటాలేసుకొని మింగారు. ఆ పథకంలో అప్పటి ప్రజాప్రతినిధులు కూడా వేలు పెట్టి లక్షలు తీసుకున్న వాళ్లు వున్నారు. ఇప్పుడు ఈ పదకంలో కూడా ప్రజా ప్రతినిధులు దూరుకుండా, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా సిఎం. రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు జాగ్రతలు తీసుకోవాలి. అదికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి. వడ దెబ్బ బాదితులకు అందాల్సిన పరిహారంలో ఒక్క రూపాయి పక్క దారి పట్టినా, అదికారులు తిన్నట్లు తెలిసినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించపోతే మొదటికే మోసం వస్తుంది. అంతే కాకుండా అధికారులు లంచాల కోసం ఈ పథకం పక్కదారి పట్టిస్తే అసలైన లబ్ధిదారులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. వారికి పరిహారం అందండంలో మరింత జాప్యం చేకూరుతుంది. అదే జరిగితే అప్పుడు కూడా లంచం లేకుండా పరిహారం అందే పరిస్థితి వుండదు. ఏ రకంగానైనా అదికారులు ఇందులోనూ కూడా రూపాయి తీసుకోకుండా వుండే అవకాశం లేదు. అందుకే పరిహారం అందించేందుకు కూడా కొంత టైమ్ లిమిట్ పెట్టాలి. పరిహారం ప్రజల ముందే అధికారులు అందించేలా చర్యలు తీసుకోవాలి. గడువుకు ఒక్క రోజు దాటినా అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తే తప్ప అదికారులు దారికి రాదు. లంచాలు తీసుకోవడం ఆపరు.







22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక





శుక్రవారం 29-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 55 రూ॥ 6.00




## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

### కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోదీ సమీక్ష

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో

12 లో



## ఎన్టీఆర్‌కు ప్రధాని మోదీ నివాళి

### ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి

12 లో



## ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ రీటెస్ట్

- పకడ్బందీ చర్యలకు దిగిన కేంద్ర ప్రభుత్వం
- ప్రతి దశను నిశితంగా పరిశీలిస్తున్న పీఎంఓ
- 23 లక్షల మంది విద్యార్థులు హాజరు కానున్న పరీక్ష

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారం తర్వాత

12 లో



## ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

- భారీగా సైనిక సంపదను కోల్పోయిన మాస్కో
- ఐదు లక్షల మంది సైనికులు మృతిచెందినట్లు అంచనా

మాస్కో, నేటిధాత్రి:
రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలు గేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం

12 లో

## తెలంగాణకు చల్లని కబురు

### రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం



హైదరాబాద్, నేటిధాత్రి:
తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి

12 లో

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ



- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగర నిర్మాణం
- ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికం అవుతుందని వెల్లడి

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక మౌలిక వసతులతో, సాంకేతిక పరిజ్ఞానంతో, పర్యావరణ హిత విధానాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

### ఫ్యూచర్ సిటీలో మంత్రుల పర్యటన

గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పనుల నాణ్యత, నిర్మాణ వేగం,మౌలిక వసతుల కల్పనపై పలు సూచనలు చేశారు.

### సీఎం రేవంత్ దూరదృష్టితో ప్రాజెక్టు

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ నగరాల రూపకల్పనకు ఇది ఆదర్శంగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. రాబోయే దశాబ్దాల అవసరాలను అంచనా వేసుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు.

### అత్యాధునిక సౌకర్యాలతో నగర నిర్మాణం

ఫ్యూచర్ సిటీలో ప్రపంచస్థాయి రహదారులు, స్మార్ట్ ట్రాఫిక్ వ్యవస్థ, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ కనెక్టివిటీ, సుస్థిర మౌలిక వసతులు, ఆధునిక పారిశుద్ధ్య వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నగర నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.

### విద్య, ఉపాధికి కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ

స్కిల్ యూనివర్సిటీ భవిష్యత్ యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా నిలవబోతోందని మంత్రులు పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ అందించే విధంగా కోర్సులు రూపొందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడం ఈ యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమన్నారు.

### ఉపాధి అవకాశాలకు కొత్త దారులు

ఫ్యూచర్ సిటీ ద్వారా ఐటీ,పరిశ్రమలు, సేవారంగాల్లో భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని మంత్రులు వెల్లడించారు. దీంతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

### నగరాభివృద్ధికి ఎఫ్‌సీడీఏ కీలకం

ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగరాభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. సమన్వయంతో పనులు ముందుకు సాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు.

### గడువులోగా పనులు పూర్తి చేయాలి

నిర్మాణ పనులను అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల అంచనాలకు తగ్గట్టుగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దాలని సూచించారు.

### ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రులు తెలిపారు. ప్రతి దశలోనూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనుల పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

### దేశానికి తలమానికంగా ఫ్యూచర్ సిటీ

ఫ్యూచర్ సిటీ పూర్తయిన తర్వాత తెలంగాణకు మాత్రమే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని మంత్రులు స్పష్టం చేశారు.ఆధునిక నగర నిర్మాణంలో ఇది కొత్త ప్రమాణాలను సృష్టిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్ భారత నగరాల అభివృద్ధికి ఫ్యూచర్ సిటీ మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిన ఘనత మాది

హైదరాబాద్, నేటిధాత్రి:
సవాళ్లు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీఆర్ ఘాటుగా స్పందించారు.



**ఆత్మగౌరవ గృహాలు నిర్మించిన పార్టీ బీఆర్ఎస్**

"ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం..

- పొంగులేటి సవాల్‌పై కేటీఆర్ ఘాటు ప్రతిసవాల్
- 20 లక్షల ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడగాలంటూ డిమాండ్
- కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ ఫైర్

స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం'' అని కేటీఆర్

12 లో

# అర్ధరాత్రి న్యూస్ ఛానల్‌పై దొంగల దాడి

- న్యూస్ ఛానల్, తాళాలు పగలగొట్టి 25 లక్షల విలువ చేసే ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ..
- అర్ధరాత్రి తాళాలు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, డివిఆర్ ను ఎత్తుకెళ్లిన దుండగులు. .
- చోరీ చేసిన, దుండగులు, ఆకుల ప్రభాకర్ ఆకుల నరేష్ గిరిబాబు లను అదుపులోకి తీసుకున్న పోలీసులు..
- జవహర్ నగర్ నివాసులైన ఆకుల ప్రభాకర్ నరేష్ తండ్రి కొడుకులు రిమాండ్..?



చోరీ చేసిన ముగ్గురు దుండగుల ఫైల్ ఫోటో

### దొంగతనం దాడి ధ్వంసం కేసులో ఆకుల ప్రభాకర్, ఆకుల నరేష్ అలుగూరి గిరిబాబు పై ఎఫ్ఐఆర్ నమోదు..

"నేటిధాత్రి", జవహర్‌నగర్ (కాప్రా), మేడ్చల్ జిల్లా ప్రతినిధి:
జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలో ఉన్న ఏవి న్యూస్ ఛానల్, నేటితరం దినపత్రిక కార్యాలయంపై అర్ధరాత్రి దుండగులు దాడికి పాల్పడి భారీ చోరీ జరిపిన ఘటన సంచలనం సృష్టించింది. కార్యాలయం తాళాలు పగలగొట్టి సుమారు రూ.25 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, నగదు చోరీ చేయడంతో పాటు కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్లు బాధితులు ఆరోపించారు.

#### సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చోరీ

దుండగులు ముందుగా కార్యాలయం పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి, డీవీఆర్ బాక్స్‌ను ఎత్తుకెళ్లినట్లు సమాచారం. అనంతరం ప్రధాన గేటు తాళాలు, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ తలుపుల తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు.

#### రూ. 25 లక్షల విలువైన పరికరాల మాయం

కార్యాలయంలో ఉన్న ఐదు కంప్యూటర్లు, మూడు సోనీ కెమెరాలు, రెండు కలర్ ప్రింటర్లు, 55 ఇంచుల ఎల్ఈడి టీవీ, ఓవెన్, ఇతర విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, రూ. 15 వేల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.

#### ముగ్గురు ప్రధాన నిందితుల అదుపు

ఈ కేసులో ఆకుల ప్రభాకర్ గౌడ్, అతని కుమారుడు ఆకుల నరేష్ గౌడ్, అలుగూరి గిరిబాబును జవహర్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 329(4), 324(4), 303(2), 351(2), 352, 79, 3(5) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

#### పాత నేర చరిత్ర వెలుగులోకి

పోలీసుల ప్రాథమిక విచారణలో అలుగూరి గిరిబాబు, అతని అనుచరులపై గతంలో కిడ్నాప్, 420, చోరీ కేసులు నమోదైనట్లు వెల్లడైంది. పలు నేరాలకు పాల్పడిన ముఠాగా వీరు వ్యవహరిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

#### కార్యాలయం ధ్వంసం

మే 22 సాయంత్రం కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిన సిబ్బంది, మరుసటి రోజు మధ్యాహ్నం వచ్చి చూసే సరికి కార్యాలయం పూర్తిగా ధ్వంసమైన స్థితిలో కనిపించిందని తెలిపారు. తాళాలు పగలగొట్టడమే కాకుండా, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆధారాలు లేకుండా చేయాలని ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

#### బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

న్యూస్ ఛానల్ సీఈఓ బొమ్మ ప్రవల్లిక ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఎండి ఇద్రిస్ అలీ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేపట్టారు.

#### నిందితులకు రిమాండ్

పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులను కోర్టులో హాజరుపరచగా, రిమాండ్ విధించి చర్లపల్లి జైలుకు తరలించినట్లు సమాచారం. ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది.



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 478,500

1. District Malkajgiri P.S. Jawaharnagar Year 2026 FIR No. [illegible] Date 23-05-2026
2. Acts & Section(s) [illegible] BNS
3. a) Occurrence of Offence: Day Friday Date & Time From 22-05-2026 [illegible]
Date & Time To Prior To Time Period
b) Information Received at P.S.: Date & Time 23-05-2026 [illegible]
General Diary Reference: Entry No 17 Date & Time 23-05-2026 [illegible]
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 5 Km, East Beat No.
b) Address Place Area/Mandal Keesara Street/Village Dammaiguda Old village
City/District MEDCHAL MALKAJGIRI State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Smt. B. Pravalika
b) Father's/Husband's Name Amarender
c) Date/Year of Birth Age Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Mobile No. [illegible]
h) Address House No [illegible] Area/Mandal Keesara Street/Village Dammaiguda Old village
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Alugoori Giri Babu
b) Father's/Husband's Name
c) Occupation Male

## ఎట్టకేలకు సిద్ధరామయ్య రాజీనామా



- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందజేత
- అధిష్ఠానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు వెల్లడి

బెంగళూరు, నేటిధాత్రి:
కర్ణాటక రాజకీయాల్లో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు.

### గవర్నర్ కార్యదర్శికి లేఖ

గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య, గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి రాజీనామా లేఖను అందజేశారు.

### అధిష్ఠానం నిర్ణయానికే కట్టుబాటు

అనంతరం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య.. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకే రాజీనామా చేసినట్లు తెలిపారు. "రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాను. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం" అన్నారు.

### జాతీయ రాజకీయాలపై స్పష్టత

తనను జాతీయ రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం కోరిందని, రాజ్యసభ సీటును కూడా ఆఫర్ చేసిందని వెల్లడించారు. అయితే తాను సున్నితంగా తిరస్కరించినట్లు తెలిపారు. జాతీయ రాజకీయాలపై ఆసక్తి లేదని స్పష్టం చేశారు.

### భావోద్వేగానికి గురైన సిద్ధరామయ్య

తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య భావోద్వేగానికి గురయ్యారు. "నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరు. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు" అని పేర్కొన్నారు.

### ఐదు గ్యారెంటీల అమలు

మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 అమలు చేశామని, మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశామని తెలిపారు.

### డీకే శివకుమార్‌కు లైన్ క్లియర్

సిద్ధరామయ్య రాజీనామాతో డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది.

## సిద్ధరామయ్యకు డీకే పాదాభివందనం

### బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో ఆసక్తికర ఘటన



బెంగళూరు, నేటిధాత్రి:
కర్ణాటక కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు అనివార్యమైంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవి నుంచి తప్పుకునేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో బెంగళూరులో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది.

### ఆలింగనం చేసుకుని ఆశీర్వాదం తీసుకున్న డీకే

డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముందుగా సీఎం సిద్ధరామయ్యను ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఆయన పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ ఘటన బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ సందర్భంగా జరిగింది.

### అల్పాహార విందుకు క్యాబినెట్ హాజరు

గురువారం రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ అపాయింట్‌మెంట్ తీసుకున్న సిద్ధరామయ్య.. ఉదయం తన అధికార నివాసంలో క్యాబినెట్ మిత్రులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డీకే శివకుమార్‌తో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు.

### సీఎంవో విడుదల చేసిన ఫోటోలు

డీకే శివకుమార్‌ను సీఎం సిద్ధరామయ్య హత్తుకున్న ఫోటోలను సీఎంవో విడుదల చేసింది. అనంతరం డీకే, సిద్ధరామయ్య పాదాలకు నమస్కరించిన దృశ్యాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



### హైకమాండ్ ఆదేశాల మేరకే నిర్ణయం

కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే సీఎం సిద్ధరామయ్య తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.



# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 29-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 55 రూ॥ 6.00


# అక్షర ప్రగతి పథంలో నేటిధాత్రి




పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు".**

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం **"నేటిధాత్రి"** తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం **"నేటిధాత్రి"** అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు **"నేటిధాత్రి"** కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని **"నేటిధాత్రి"** పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

**అక్షర వేడుకతో...**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్

# పరకాల పట్టణంలో ఘనంగా బక్రీద్ సంబరాలు

**ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు.... పరస్పరం ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు....**



**పరకాల, నేటిధాత్రి:** పవిత్ర బక్రీద్ పండుగను పరకాల పట్టణంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.
పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రధాన మసీదులు తెల్లవారుజామున నుంచే భక్తులతో ప్రార్థనలు మొదలయ్యాయి. కొత్త దుస్తులు ధరించిన చిన్నారులు, యువకులు,వృద్ధులు పెద్ద సంఖ్యలో మసీదులకు చేరుకొని ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు.



మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో దేశంలో శాంతి,సామరస్య వాతావరణం నెలకొనాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.బక్రీద్ పండుగ త్యాగానికి, మానవత్వానికి ప్రతీక అని మత గురువులు తమ సందేశాల్లో పేర్కొన్నారు. సమాజంలోప్రేమ,పరస్పర గౌరవం,సహనం పెంపొందించాలని సూచించారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సామాజిక కార్యకర్తలు ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.హిందూ,ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు పంచుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పట్టణంలోని పలు ప్రాంతాల్లో ముస్లిం కుటుంబాలు తమ బంధుమిత్రులకు ప్రత్యేక విందులు ఏర్పాటు చేశారు. సంప్రదాయ వంటకాలతో అతిథులను ఆతిథ్యం పలికారు.చిన్నారులు పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ సందడి చేశారు.బక్రీద్ సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వనపర్తి లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 103 జయంతి వేడుకలలో తెలుగుదేశం పార్టీ నేతలు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రం దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు 103 వ జయంతి వేడుకలు యాదవ సంఘము భవనంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అర్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ నాయుడు పులిజాల చంద్రశేఖర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి రాముడు అలంపూర్ తెలుగుదేశం పార్టీ నేత పూర్ణచంద్రరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కవిత లక్ష్మయ్య న్యాయవాదులు షాకీర్ హుస్సేన్ పులిజాల శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నేతలు హోటల్ బలరాం ఈ బాలరాజ్ కొత్త గొల్ల శంకర్ ఆవుల శీను ఆవుల చిట్యాల బాలరాజ్ అప్పాయిపల్లి బాలయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా మంగళగిరిలో మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని తీర్మానం చేశారు తెలుగు రాష్ట్రాల లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఐటి రంగాన్ని అమలు చేస్తామని తీర్మానం ప్రవేశపెట్టారని తెలుగుదేశం పార్టీనేత న్యాయవాది షాకీర్ హుస్సేన్ తెలిపారు మంగళ గిరి మహానాడు లో జేరిగే వర్చువల్ రిలే నుండి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నేతల ప్రసంగం వీక్షించారు

# భూపాలపల్లి ముస్లిం ఈద్గా ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ముస్లిం సోదర సోదరీమణులకు అందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని సి ఆర్ నగర్ 3వార్డు బాంబుల గడ్డ ఈద్గాహ్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. షాదీ ఖానాలు, ఈద్గాహ్‌ల అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ముస్లిం సోదర సోదరీమణులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య పట్టణ అధ్యక్షుడు దేవన్ కౌన్సిలర్లు అరుణ్ రావు అప్పం కిషన్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముస్లిం పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా అడ్మిషన్ క్యాంపెనింగ్ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు

**పట్టించుకోని విద్యాశాఖ అధికారులు.... ప్రభుత్వ స్కూళ్లను కాపాడేది ఎలా....ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్....**




**భూపాలపల్లి, నేటిధాత్రి:** భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు విచ్చలవిడిగా ఫ్లెక్సీలు కడుతూ అడ్మిషన్ క్యాంపెనింగ్ చేస్తున్నారు అని వారు అన్నారు. ఏమాత్రం నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ్డు స్మరణ కుమ్మరి రాజకుమార్ మాట్లాడుతూ విచ్చలవిడిగా అడ్మిషన్ క్యాంపనింగే చేస్తూ ఫ్లెక్సీలు కడుతూ కరపత్రాలు పట్టుకుని ఇంటింటా ప్రచారం చేస్తున్నారని అన్నారు జిల్లా లో ఇప్పటికే 60% బుక్ స్టాల్ పర్మిషన్ లేకుండా బుక్స్ అమ్ముతున్నరూ అన్నారు ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలను విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోతే ప్రభుత్వ రంగంలో నడుస్తున్న స్కూళ్లలో అడ్మిషన్ కాకుండా మూతపడి పేద విద్యార్థులకు తీరని నష్టం చేయడమే దీని లక్ష్యమని వారన్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోతే భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రవణ్ వంశీ రాకేష్ నిర్మల్ శ్రావణ్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పుష్కరాలకు తరలివచ్చిన భక్తులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** గురువారం కాళేశ్వరంలోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో కాశీ నుండి విచ్చేసిన పండితులచే కర్పూర హారతి అంటూ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాశీ పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి కర్పూర గౌర హారతి అంటూ సమర్పించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ హారతి కార్యక్రమం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. వేదఘోషలు, మంగళ వాయిద్యాల మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమానికి ఆలయ అధికారులు, అర్చకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం పొందారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, శ్రద్ధతో కూడిన క్యూలైన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలను ఆలయ అధికారులు సమర్థవంతంగా కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, భక్తులు క్రమశిక్షణతో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. భక్తులు శాంతి భద్రతలను పాటిస్తూ పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వర క్షేత్రం ఆధ్యాత్మిక వైభవం మరింత వెలుగొందిందని, భక్తులలో భక్తి భావం మరింత పెంపొందిందని అధికారులు పేర్కొన్నారు. అనంతరం పూజారులు ఫనీంద్ర శర్మ కాశీ పండితులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# మరణానంతరం ఇద్దరికి చూపునిచ్చిన చిదురాల అనసూర్య

**నేత్రదానం ద్వారా చిరంజీవిగా నిలిచిన మాతృమూర్తి**



**బెల్లంపల్లి, నేటిధాత్రి:** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తికి చెందిన చిదురాల అనసూర్య (85) వృద్ధాప్యంతో మరణించారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, తిలక్ వాకర్స్ అధ్యక్షుడు రంగ రామన్నలు కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ, తమ తల్లి మరణానంతరం



ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలనే మహోన్నత ఆలోచనతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు వచ్చారు. అనంతరం ఎల్.వి. ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ కార్నియా సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ, చిదురాల అనసూర్య మరణం బాధాకరమని తెలిపారు. కుటుంబ సభ్యులు --- కుమారుడు, కోడలు చిదురాల రమేష్-వసంత, మనుమలు, మనుమరాండ్లు --- తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ నేత్రదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఇది 19వ నేత్రదాన కార్యక్రమమని తెలిపారు. మరణానంతరం కళ్ళు, అవయవాలు, శరీరాలు దానం చేయడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. నేత్రదానం విషయంలో మరణించిన ఎనిమిది గంటలలోపు కంటి భాగంలోని కార్నియా పొరను మాత్రమే సేకరిస్తారని చెప్పారు. నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించవచ్చని, అవయవదానం ద్వారా బ్రెయిన్ డెడ్ వ్యక్తుల అవయవాలతో ఆరుగురి వరకు ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అలాగే శరీరదానం ద్వారా వైద్య విద్యార్థుల బోధనకు, ప్రజల వైద్య సేవలకు ఉపయోగపడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్.వి. ప్రసాద్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నేత్రదాన ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్స్ అధ్యక్షుడు రంగ రామన్న, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకర్ సింగ్, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, నాయకులు బండారి ప్రవీణ్, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, భీమిని కనకయ్య, బాల సత్యనారాయణ తదితరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అభిమానులు



**వనపర్తి, నేటిధాత్రి:** రాజకీయ పార్టీలకు స్ఫూర్తిదాయకం ఎన్.టి. ఆర్. సంక్షేమ పథకాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల లో పేద ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని మీడియా సెల్ ఇంచార్జి నందిమల్ల.అశోక్ తెలిపారు. నందమూరి తారక రామారావుకు నివాళులు అర్పించిన వారిలో గంధం.పరంజ్యోతి,నందిమల్లరమేష్,ఎం.డి.గౌస్, సామాజిక వేత్త గంధం.నాగరాజు,తోట.శ్రీను ఉన్నారని అశోక్ తెలిపారు

# బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల వినూత్న నిరసన



**ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి....సిరిసిల్ల జిల్లా ముస్లిం మత పెద్దల డిమాండ్**

**సిరిసిల్ల, నేటిధాత్రి:** బక్రీద్ పండుగ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆసక్తికరమైన, సామాజిక సందేశాన్ని ఇచ్చే ఘటన చోటుచేసుకుంది. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లిం మత పెద్దలు మరియు యువకులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. దేశంలో ఆవుల పేరుతో జరుగుతున్న దాడులు, హింసాత్మక ఘటనలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. మత సామరస్యాన్ని కాపాడాలని, పరస్పర గౌరవ భావనతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఇప్పటికే నెమలికి జాతీయ పక్షి హోదా ఉన్నట్లే, ఆవుకు కూడా జాతీయ జంతువు హోదా కల్పించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ దేశంలో శాంతి, సామరస్య వాతావరణం, దేశం సుఖ సంతోషాలతో నెలకొనాలని ఆకాంక్షిస్తు ప్రార్థనలు చేశారు.

# ఘనంగా ఈద్-ఉల్-అద్‌హా నమాజ్ నిర్వహణ..

**ఐక్యతతో ప్రార్థనల్లో పాల్గొన్న మండల ముస్లిం సోదరులు.. త్యాగం ౖ ప్రేమ ౖ సోదరభావానికి ప్రతీక బక్రీద్..**



**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం ఈరోజు పవిత్ర ఈద్-ఉల్-అద్‌హా (బక్రీద్) పండుగ సందర్భంగా కరకగూడెం మండల ముస్లిం సోదరులందరూ కలిసి కరకగూడెం గ్రామపంచాయతీ వెూతె గ్రామ చివరలోని బహిరంగ ప్రదేశంలో ఈద్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, బక్రీద్ పర్వదినం త్యాగానికి, ప్రేమకు, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, మానవత్వం, ఐక్యత భావాలతో ముందుకు సాగాలని కోరారు.. అలాగే మండలంలోని ముస్లిం సోదరులందరూ పెద్ద ఎత్తున హాజరై ప్రశాంత వాతావరణంలో నమాజ్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కరకగూడెం జామే మస్జిద్ సదర్ సజ్జాద్ హుస్సేన్ , పద్మాపురం జామ మస్జిద్ సదర్ సద్దాం గారు,మాజీ కో ఆప్షన్ సభ్యులు సొందు పాషా , పెద్దలు ఖాజా హుస్సేన్ . హకీమ్ , పఠాన్ యాకూబ్ , మహిముద్ , సయ్యద్ ఫజల్ .రఫీ , పఠాన్ అక్బర్ ,సయ్యద్ షౌకత్ . యాకూబ్ , అబ్దుల్లా , రియాజ్, కమిటీ సభ్యులు, పెద్దలు, యువకులు, మండల ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ నెల 31న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే సదస్సు విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కొరకు తెలంగాణ ప్రభుత్వం కే కేశవరావు అధ్యక్షులుగా పొన్నం ప్రభాకర్ అద్దంకి దయాకర్ కోదండరాం మోతే శోభన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ సభ్యులుగా ఏర్పాటు చేసిన కమిటీకి జీవో నంబర్ 269 ద్వారా విస్తృతాధికారాలు కల్పించినందుకు కేకే కమిటీకి కృతజ్ఞతాపూర్వక సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలన్నారు. అలాగే కే కేశవరావు కమిటీ అతి త్వరగా ఉద్యమకారుల గుర్తింపును పూర్తి చేసి ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.

# పంట వ్యర్థాల దహనం కొనసాగుతోంది

**ప్రకటనలు,హెచ్చరికలు,అవగాహన కార్యక్రమాలు ఫలించని పరిస్థితి... అధికారులు విజ్ఞప్తి చేస్తున్నా మారని కొందరు రైతుల తీరు...**



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణ పరిసర ప్రాంతాల్లో పంట వ్యర్థాల దహనం కొనసాగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారుల పక్కనే పొలాల్లో మిగిలిన పంట అవశేషాలను తగులబెట్టడంతో పొగ వ్యాపించి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొంటున్నారు.
పంట వ్యర్థాలను కాల్చవద్దని వ్యవసాయ,రెవెన్యూ తదితర శాఖల అధికారులు పలుమార్లు ప్రకటనలు చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు రైతులు



మాత్రం వాటిని పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిన వ్యర్థాలను తగులబెట్టడం వల్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం,సాయంత్రం వేళల్లో పొగ కారణంగా రహదారులపై స్పష్టత తగ్గి ప్రమాదాల ముప్పు ఏర్పడుతోందని వాహనదారులు తెలిపారు. అదేవిధంగా పంట వ్యర్థాల దహనం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు శ్వాసకోశ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవల పరకాల మండలానికి సమీపంలోని శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామంలో పంట వ్యర్థాలను కాల్చిన సమయంలో మంటలు ఊర్లోకి వ్యాపించిన ఘటన చోటుచేసుకోగా,రేగొండ మండలంలోని రేపాకపల్లి గ్రామంలో పంట వ్యర్థాల దహనం సమయంలో ఓ రైతు మృతి చెందిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. అలాగే నడికూడ మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన కూడా స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పొగ కారణంగా రహదారులపై స్పష్టత తగ్గడం ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిలోని సేంద్రియ పదార్థాలు నశించి నేల సారవంతత తగ్గే ప్రమాదం కూడా ఉందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంట వ్యర్థాల దహనానికి బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని స్థానికులు కోరుతున్నారు.

# బాల్క సుమన్‌ను అరెస్ట్ చేయాలి

## ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి డిమాండ్



**పరకాల,నేటిధాత్రి:** బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి విమర్శించారు. ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని పేర్కొంటూ ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్ల అంశంలో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించిన ఆయన,ప్రభుత్వ ఆస్తులపై దాడులకు ప్రేరేపించే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమన్నారు.

# ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో విత్తనాలు కలవు



**నడికూడ, నేటిధాత్రి:** రైతు-సోదరులకు తెలియజేయునది ఏమనగా, రాబోవు వానాకాలం -2026 కి సంబంధించి పచ్చిరొట్ట సాగుకు అవసరమైన జీలుగ విత్తనాలు నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో కలవు. ప్రస్తుతం మొత్తం 150.30 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నవి 30 కిలోల జీలుగ విత్తన సంచి ధర రూ. 4,905 కాగా, ప్రభుత్వము అందిస్తున్న 50 శాతం సబ్సిడీతో రైతులు చెల్లించాల్సిన ధర రూ. 2,452.50 మాత్రమేనని తెలిపారు. ఒక 30 కిలోల సంచి రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతుందని పేర్కొన్నారు. జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకొని రావాలని తెలిపారు. కావున రైతు-సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ తెలిపారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలోని కౌసర్ ఏ మజీద్ ఆవరణలోని ఈద్గా మైదానంలో చిట్యాల మండల ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో నమాజు చేసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో బక్రీద్ పండుగ ఒకటి త్యాగం ప్రేమ దైవభక్తికి ప్రతిరూపం గా బక్రీద్ పండుగ అని తెలియజేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిట్యాల సతీష్ గారు మాట్లాడుతూ పండుగలు ప్రతి సమాజంలో సంస్కృతిని తెలియజేస్తాయని ముఖ్యంగా ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అజమత్మియా హైదర్బాషా వైస్ ప్రెసిడెంట్ షఫీ జాయింట్ సెక్రెటరీ అక్బర్ ట్రెజరర్ షేక్ హుస్సేన్ కమిటీ సభ్యులు ఆటో అంకుష్ జలీల్ అశ్మతావలి అల్లి పాషా ఆరిఫ్ మరియు తిరుమలాపురం నవాబుపేట చిట్యాల మండల కేంద్రంలో చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం,అప్పయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే నోముల వనమ్మ మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియ చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నగరంపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే కొడారి సాంబయ్య కొండాపూర్ గ్రామ వాస్తవ్యులు ల్యాగళ్ళ వెంకన్న మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు గణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుమోతె కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ లు కొడారి హైమవతి - ధనుంజయ, ఉడుత సాంబయ్య, రాకేష్, మద్దెల విజయ-అశోక్, మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, తోట్ల రాజగోళ్ళ, కాంపల్లి తిరుపతి, నాగరాజు, చాడ కిష్టస్వామి, సర్వేషం, రామాచారి, రాజు కూన, వంగ రాజు, తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యేకు రిబ్బన్ కటింగ్ ల మీద ఉన్న శ్రద్ధ పంట కొనుగోలు మీద లేదు

## రైతు గోస యాత్ర కాదు బీజేపీ పార్టీ ప్రచార యాత్ర.....మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమాగం ఉంది. ప్రభుత్వ వైఫల్యాల మధ్య రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి కాక, ఎగుమతి అయిన ధాన్యం దిగుమతి కాక రైతులు అరిగోస పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గాలిలో తిరుగుతున్నాడు. ముఖ్యమంత్రి స్వయాన ఆయన నియోజకవర్గం లో కూడా రైతులు రోడ్డు ఎక్కి నిరసన తెలిపే అద్వాన పరిస్థితి ఏర్పడింది అంటే ఒక్కసారి ప్రజలు ఆలోచించాలి. ఇంకో రెండు మూడు రోజులో వర్షాలు పడే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహారిస్తుంది. వర్షాలు పడి ధాన్యం తడిచే పరిస్థితి ఏర్పడితే తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వారు అన్నారు. రైతు గోస బీజేపీ భరోసా యాత్ర అని మొదలు పెట్టిన రాష్ట్ర బిజెపి నాయకత్వం మరీ వాళ్ళు రైతుల గోస చూడటానికి వచ్చినట్టు లేదు,బీజేపీ ప్రచారానికి వచ్చినట్టు హంగు ఆర్భాటాలు చేస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తో వ్యవహారించాలని సూచించారు. రైతులు మొక్కజొన్న పంటలు, వరి కోసిన తరువాత మీ యొక్క పంట పొలాలు కాలపెట్టడం వల్ల పర్యావరణం తో పాటు మీ యొక్క ప్రాణాల మీదకు వస్తుంది కాబట్టి పంట పొలాలను దగ్ధం చేయవద్దని విజ్ఞప్తి చేశారు పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిపై ఉంది అన్నారు భూపాలపల్లి జిల్లా అధికారులు ఈ వేసవి కాలంలో గ్రామాలల్లో మంచినీటి సమస్యలు చాలా ఉన్నాయి వెంటనే సమస్యను పరిష్కరించండి. ప్రజలు ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏదైన అత్యవసర పరిస్థితిలో తప్ప బయట తిరగొద్దని, ముఖ్యంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిలాఫలకాలను ధ్వంసం చేసి శునకానందం పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మీరు పాటించే సంప్రదాయాన్ని మీ తరువాత వచ్చే వాళ్ళు కూడా పాటిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం విఫలం

## బకాయిల జాప్యంతో అల్లాడుతున్న మక్క రైతు....తక్షణమే నిధులు విడుదల చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలి...



**గుండాల, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో మొక్కజొన్న సాగు దిగుబడి రికార్డు స్థాయిలో పెరిగినప్పటికీ క్షేత్రస్థాయిలో కొనుగోళ్ల మందగమనం మార్కెట్ ధరల పతనం, బకాయిల జాప్యం కారణంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని అనుకూల వాతావరణం,నీటి లభ్యత వల్ల ఈ ఏడాది రికార్డు స్థాయిలో పంట పండినా అది రైతులకు లాభాలను తీసుకురావడానికి బదులు కన్నీళ్లను మిగులుస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గుండాల మండల కేంద్రంలో సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం ఆద్వర్యంలో పరిశీలించారు. రైతులు లునావత్ మంగీలాల్, కృష్ణా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. నెల రోజులు గడిచినా తెచ్చిన మొక్కజొన్న కొనుగోలు చేయలేదని వారు తెలిపారు. ఎకరానికి 40 నుండి 45 క్వింటాళ్ల దిగుబడి వస్తే అందులో కేవలం 24 క్వింటాళ్ళే కొనుగోలు చేస్తున్నారని అన్నారు. మిగతాది ప్రైవేట్ వ్యాపారస్తులకు రూ.600 నుండి రూ .800కు తక్కువకు అమ్ముకుంటున్నారని తెలిపారు. పంట ఆన్లైన్ లో నమోదు కాకుంటే కొనుగోలు చేయడం లేదని అన్నారు. అనంతరం మీడియాతో శోభన్ మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20.29 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో మొక్కజొన్న సాగు అయింది. దీని ద్వారా మొత్తం ఉత్పత్తి దాదాపు 47.23 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్‌లో ధరలు దారుణంగా పడిపోయాయి. ?కేంద్ర మద్దతు ధర 2,400 క్వింటాకు బహిరంగ మార్కెట్ దళారుల ధర 1,600 నుంచి 1,800 మాత్రమే. ?దీనివల్ల మద్దతు ధర దక్కక రైతులు క్వింటాలుకు 600 నుండి 800 వరకు నష్టపోవాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటికే దాదాపు 12.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినప్పటికీ, రైతులకు చెల్లించాల్సిన సుమారు 3,084 కోట్లకు పైగా బకాయిలు నిలిచిపోయాయి. దీనివల్ల పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన దిగుబడికి తగ్గట్టుగా రాష్ట్రంలో నిల్వ సామర్థ్యం లేదు. అవసరమైన 15.53 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి గానూ, ప్రస్తుతం 12.75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో కొనుగోలు కేంద్రాల వద్దే టన్నుల కొద్దీ నిల్వలు ఎండకు ఎండిపోతున్నాయి. ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఐకేపీ సెంటర్లు వద్ద గన్నీ సంచుల కొరత, రవాణా లారీల కొరత వేధిస్తోంది. రవాణా, హమాలీ కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో వారు కూడా నిరసనలకు దిగుతున్నారు. తీవ్ర ఎండలు, వడగాల్పులకు మధ్యాహ్నం పూట కొనుగోళు నిలిచిపోతుండటంతో, రైతులు మార్కెట్ యార్డుల్లోనే రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. ?కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రైస్ సపోర్ట్ స్కీమ్ కింద ఆశించిన స్పందన రాకపోవడంతో, రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగింది. ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కజొన్న కొనుగోళ్ల కోసం అదనంగా 1,800 కోట్లను ప్రత్యేకంగా కేటాయించారు. ?కొనుగోళ్లను వేగవంతం చేసేందుకు మార్క్‌ఫెడ్‌కు 4,172.94 కోట్ల బ్యాంక్ గ్యారంటీని ప్రభుత్వం ఇచ్చింది. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుంచి ఈ రుణం విడుదల కావాల్సి ఉంది. ?ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 336 కొనుగోలు కేంద్రాల ద్వారా మక్కల సేకరణ జరుగుతోంది. ?పంట చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న లారీల కొరత, గోనె సంచుల కొరతను తక్షణమే తీర్చాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఎన్‌సీడీసీ నుంచి రావాల్సిన రుణ ప్రక్రియను వేగవంతం చేసి, రైతుల ఖాతాల్లో 3,084 కోట్ల బకాయిలను తక్షణమే జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు తడిసిన పంటను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు శంకరన్న,గుర్రాల నాగన్న, తోలెం గోపి, భూపాల్,దుగ్గి రామ్మూర్తి,వాగబోయిన నర్సింహారావు,గడ్డం క్రిష్ణ,ఎరెం రామకృష్ణ,కల్తీ సమ్మయ్య, కల్తీ శేఖర్,జోగ రాజేష్,కల్తీ రామస్వామి, ఈసం బుచ్చయ్య,కుంజ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రయాణ కష్టాలకు చెక్ పెట్టిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం టేకుమట్ల గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల ప్రయాణ సమస్యలకు పరిష్కారం లభించింది. వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించబడింది. మంత్రి స్వయంగా ఆర్టీసీ బస్సుకు జెండా ఊపి ప్రారంభించి గురువారం ప్రజలకు అంకితం చేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం రావడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన మంత్రి,ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..."చెన్నూరు నియోజకవర్గంలో ఇంకా బస్సు సౌకర్యం లేని 14 గ్రామాలకు కూడా త్వరలో ఆర్టీసీ బస్సులు నడిపేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజలు ప్రయాణాల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది" అని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించిన మంత్రి, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకుంటోందన్నారు. టేకుమట్ల గ్రామానికి బస్సు సౌకర్యం ప్రారంభం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు,మహిళలు,వృద్ధులు ఇకపై సౌకర్యవంతమైన ప్రయాణం చేయగలరని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పొలాల్లో వరి కొయ్యలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు

## రైతులకు,భూమికి, పర్యావరణానికి ముప్పుగా మారుతున్న అలవాటు




**మంచిర్యాల, నేటిధాత్రి:** పంట కోత పూర్తయ్యిన తరువాత చాలా మంది రైతులు పొలాల్లో మిగిలిపోయిన వరి కొయ్యలను త్వరగా తొలగించేందుకు నిప్పంటించడం సాధారణంగా కనిపిస్తోంది. అయితే ఈ చర్య వల్ల తాత్కాలికంగా పని సులభమైనా, దీర్ఘకాలంలో భూమి సారవంతతకు,పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన నష్టం జరుగుతోంది.

**భూమి సారాన్ని కోల్పోతున్న నేల....** వరి కొయ్యలు కాల్చినప్పుడు భూమిలో ఉండే సూక్ష్మ జీవులు, పోషక పదార్థాలు నాశనం అవుతున్నాయి. ముఖ్యంగా నత్రజని,పొటాషియం,ఫాస్పరస్ వంటి కీలక పోషకాలు తగ్గిపోతాయి. దీంతో భూమి క్రమంగా తన సహజ సారాన్ని కోల్పోతుంది. తరువాతి పంటలకు అధిక ఎరువులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.




**పర్యావరణ కాలుష్యానికి కారణం....** కొయ్యలు కాల్చడం వల్ల భారీగా పొగ వెలువడుతుంది. ఈ పొగ గాలిలో కలసి వాయు కాలుష్యాన్ని పెంచుతుంది. కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి హానికర వాయువులు వాతావరణంలోకి విడుదలై గ్లోబల్ వార్మింగ్‌కు దోహదపడతాయి.

**ప్రజల ఆరోగ్యంపై ప్రభావం....** పొగ కారణంగా శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు, ఆస్తమా బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళ్ల మంట,దగ్గు,ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి.

**రోడ్డు ప్రమాదాలకు అవకాశం.....** కొన్ని ప్రాంతాల్లో పొలాల నుంచి వచ్చే పొగ రహదారులపై వ్యాపించి దృశ్యమానతను తగ్గిస్తుంది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతున్నాయి.

**అగ్ని ప్రమాదాల ముప్పు...** కొయ్యలు కాల్చే సమయంలో మంటలు అదుపుతప్పి పక్క పొలాలకు,చెట్లకు,విద్యుత్ తీగలకు వ్యాపించే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో పెద్ద అగ్ని ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి.

**ప్రత్యామ్నాయ మార్గాలు అవసరం.....** వ్యవసాయ నిపుణులు వరి కొయ్యలను కాల్చకుండా ఇతర మార్గాల్లో వినియోగించాలని సూచిస్తున్నారు. కొయ్యలను:పశువుల మేతగా,సేంద్రియ ఎరువుల తయారీలో,బయోగ్యాస్ ఉత్పత్తిలో,మష్రూమ్ సాగులో ఉపయోగించవచ్చు. అలాగే యంత్రాల సహాయంతో కొయ్యలను నేలలో కలిపితే భూమి సారవంతత పెరుగుతుంది.

**రైతుల్లో అవగాహన పెరగాలి...** ప్రభుత్వాలు,వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రత్యామ్నాయ పద్ధతులపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రైతులు కూడా తాత్కాలిక సౌలభ్యం కోసం భూమి భవిష్యత్తును నాశనం చేయకుండా జాగ్రత్తపడాలి. పొలాల్లో వరి కొయ్యలు కాల్చడం ఆపితేనే పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి ఆరోగ్యం,ప్రజల ఆరోగ్యం కూడా కాపాడినట్లవుతుంది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం,అప్పయ్యపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే నోముల వనమ్మ మరణించగా నేడు వారి ఇంటికి వెళ్ళి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియ చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నగరంపల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే కొడారి సాంబయ్య కొండాపూర్ గ్రామ వాస్తవ్యులు ల్యాగళ్ళ వెంకన్న మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు గణపురం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుమోతె కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ లు కొడారి హైమవతి - ధనుంజయ, ఉడుత సాంబయ్య, రాకేష్, మద్దెల విజయ-అశోక్, మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, తోట్ల రాజగోళ్ళ, కాంపల్లి తిరుపతి, నాగరాజు, చాడ కిష్టస్వామి, సర్వేషం, రామాచారి, రాజు కూన, వంగ రాజు, తదితరులు ఉన్నారు

# బిజెపి ప్రభుత్వం తెలంగాణ రైతులను నిలువలను ముంచుతుంది

## కొనుగోలు కేంద్రాల దగ్గరకు వచ్చి విమర్శలు చేసే హక్కు బీజేపీకి లేదు... భూపాలపల్లి డిసిసి వైస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్.....



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం భూపాలపల్లి డిసిసి వైస్ ప్రెసిడెంట్ రైస్ వెంపటి భువన సుందర్ మాట్లాడుతూ తెలంగాణలో వరి పంట (వడ్ల) కొనుగోలు వ్యవహారంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరున హేయమైన విధానం, సిగ్గుచేటు కొనుగోలు బాధ్యత కేంద్రానిదే: దేశంలో పండిన ప్రతి గింజను సేకరించి, బఫర్ స్టాక్ నిర్వహించాల్సిన ప్రాథమిక చట్టబద్ధమైన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. నిధుల విడుదలలో ఆలస్యం: వడ్ల కొనుగోళ్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన సబ్సిడీలు, మిల్లింగ్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రం ఇబ్బందులకు గురిచేస్తోంది. కోటాల తగ్గింపు: తెలంగాణ నుండి సేకరించే బియ్యం కోటాను (టాహిటెడ్ క్వాంటిటీ) ప్రతి ఏటా కేంద్రం తగ్గించుకుంటూ వస్తూ, రైతులను ఆందోళనలోకి నెడుతోంది. నియంతృత్వ నిబంధనలు: తేమ శాతం, నూకల శాతం పేరుతో కఠినమైన నిబంధనలు పెట్టి, ధాన్యం సేకరణను ఆలస్యం చేయడానికి కేంద్రం కుంటిసాకులు వెతుకుతోందికొనుగోలు కేంద్రాలు ఎవరివి: వడ్ల కొనుగోలు కేంద్రాలు (ఐకేపీ ఏఎంసి కేంద్రాలు) పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తాయి. అక్కడ బీజేపీకి ఎటువంటి అధికారిక పాత్ర లేదు. ఢిల్లీలో ఎందుకు ఒత్తిడి చేయరు?: తెలంగాణ బీజేపీ ఎంపీలు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రం నుండి ఎక్కువ ధాన్యం సేకరించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలే తప్ప, ఇక్కడకు వచ్చి రాజకీయం చేయడం సిగ్గుచేటు. రాష్ట్ర రైతులపై మొసలి కన్నీరు: కేంద్రంలో అధికారంలో ఉండి ధాన్యం కొనకుండా మొండిచేయి చూపిస్తూ, ఇక్కడ కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి డ్రామాలు ఆడుతున్నారు కేంద్రంలో కూర్చున్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రైతులను నిలువునా ముంచుతోంది. ఎఫ్ సి ఐ ద్వారా వడ్లు కొనాల్సిన బాధ్యత ప్రధాని మోదీకి లేదా ఇక్కడున్న బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి కేంద్రంతో వడ్ల కోటా పెంచించాల్సింది పోయి, ఇక్కడ కొనుగోలు కేంద్రాల దగ్గర వచ్చి ఫొటోలకు పోజులిస్తున్నారు. వడ్ల సేకరణపై కేంద్రానికి చేతకాక, ఆ నెపాన్ని తెలంగాణ ప్రభుత్వంపై(కాంగ్రెస్)నెట్టాలని చూస్తే తెలంగాణ రైతాంగం ఊరుకోదు."వాస్తవాల మీద రైతు ప్రయోజనం మీద గౌరవప్రదమైన రాజకీయం చేయాలి. ఒక రైతు తన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మి రాజకీయం కోసం తోటి రైతులను ఇబ్బంది చేసే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే విధంగా చేస్తే అతనిపై ఎఫ్ఆర్ఐ బుక్ అయ్యింది చట్టం తన పని తాను చేసుకోబోతుంది. దాన్ని రాజకీయం చేయొద్దు వారు అన్నారు

# ఘనంగామాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి

**ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి గణపురంలో తెలుగుదేశం పార్టీ వీర అభిమాని ఆర్పీ గణేష్ డిమాండ్**



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వీర అభిమాని ఆర్పీ గణేష్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని, ఆయన జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కుట్రల వల్ల దివంగత ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డికి మంత్రి పదవి రాలేదు

**వనపర్తి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వేడుకలలో మంత్రి నిరంజన్ రెడ్డి రిటైర్డు పోలీస్ డి ఐ జి**



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత ప్రతాపరెడ్డి జయంతి వేడుకల సందర్భంగా మన కల నిజం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రచించిన పుస్తకాల ఆవిష్కరణలో రిటైర్డ్ పోలీస్ డిఐజి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యే దివంగత సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకల సందర్భంగా దాచ సులోచనమ్మ ఫంక్షన్ హాలులో వనపర్తి జిల్లా సాహితీ వేదిక ఆధ్వర్యము లో ఏర్పాటుచేసిన కవులు రచించిన పుస్తకాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రచించిన మన కల నిజం పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ పోలీస్ డిఐజి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకాష్ రావు సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి పేరుతో వనపర్తి లో శిథిలా వ్యవస్థలో ఉన్న గ్రంధాలయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వంలో నూతనంగా నిర్మించామని చెప్పారు ప్రతాప్ రెడ్డి సాహిత్య పుస్తకాలు 125 రాశారని అందులో మూడు పుస్తకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు తెలంగాణ సమాజం ప్రతాప్ రెడ్డి చేసిన సేవలు ప్రశంసలతో కొనియాడారని అన్నారు అమరజీవి పొట్టి శ్రీరాములు కు తెలుగు రాష్ట్రాలకు సంబంధం లేదని తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు ఉండాలని అన్నారు సురవరం భూస్వామి కుటుంబంలో జన్మించారనే తమిళనాడు చెన్నైలో ఎల్.ఎల్.బి పూర్తిచేసే న్యాయవాది పట్టా పొందారని అన్నారు ప్రతాప్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జి అయ్యే అవకాశాలు ఉండేవని అన్నారు డాక్టర్లు వంద రకాల స్పెషలిస్టులు ఉంటారని సురవరం సాహిత్యం శాస్త్రాన్ని అధ్యయనం స్వాతంత్రం కొరకు పోరాటం చేశారని అన్నారు మహానాడులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత తెలంగాణ రాష్ట్రం డిషనరి లో లేదని చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు . ప్రతాప్ రెడ్డి గోల్కొండ దినపత్రికను సొంతంగా ఏర్పాటు చేసి వార్తల రూపంలో ప్రజలకు ప్రభుత్వానికి తెలిపేవారని అన్నారు అప్పట్లో ఎద్దుల బండి పై సురవరం ప్రయాణం చేశారని 1952లో వనపర్తి లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారని అన్నారు అప్పట్లో కాంగ్రెస్ కుట్రల వల్ల వనపర్తి లో ఎమ్మెల్యేగా పోటీ చేయాల్సి వచ్చిందని అన్నారు మంత్రి వర్గంలో సురవరం ప్రతాపరెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు వనపర్తి నుండి ఎమ్మెల్యేగా సురవరం ప్రతాపరెడ్డి విజయం సాధించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు సురవరం ప్రతాప్ రెడ్డి రచించిన 125 పుస్తకాలలో గ్రూప్ వన్ ఐఏఎస్ పరీక్షలు రాయడానికి అవసరం వస్తాయని అందరూ చదవాలని అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు చదివించాలని సూచించారు మాదిగ దండోరా శీర్షికను ధైర్యంగా పోరాటం చేసి ప్రతాపరెడ్డి అమలు చేయించారని అన్నారు ప్రకాష్ రావ్ ప్రొఫెసర్ జయశంకర్ 2001 మలిదశ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా ఉండి తెలంగాణ రాష్ట్రం కొరకు ప్రకాష్ న్యాయవాద వృత్తిలో సుప్రీంకోర్టులో ప్రజల పక్షాన నిలిచారని కొనియాడారు 1995లో సూర్యాపేటలో బహిరంగ సభ నిర్వహించారని అన్నారు రిటైర్డ్ పోలీస్ డిఐజి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా దురదృష్టావత్ విజయం సాధించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం నాడు వనపర్తి నియోజకవర్గం లో పెబ్బేరు పెద్దమందడి గణపురం మండాలలో దాదాపు 100 కల్లాలను తడిసిన వడ్ల రైతుల ఆవేదన కొందరు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీవ్ర పదజాలంతో దూషించారని విమర్శించారు . యాసంగిలో 65 లక్షల 42 ఎకరాల్లో వరి సాగు అయిందని సోనా మసూరి వడ్లు రైతులు ఎక్కువ వేశారని బోనస్ వస్తదని ఆశతో సన్నాలు ఎక్కువగా వేశారని బోనస్ రాదనే విషయం రైతులకు తెలియదని అన్నారు ప్రభుత్వం బోనస్ ఇస్తామని ఆశ చూపిందని మాజీ ముఖ్యమంత్రి ఇవ్వలేదని అన్నారు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో ప్రతి గ్రామానికి కాల్వల ద్వారా చెరువులకు నీళ్ళు అందించి రైతులను కోటీశ్వరులను చేశారని అన్నారు అప్పట్లో కెసిఆర్ మంత్రివర్గంలో నాకు వ్యవసాయ శాఖ మంత్రి పదవి అప్పగించారని అన్నారు కల్లాలలో రైతులను పరామర్శించినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మీరు మంత్రిగా ఉన్నప్పుడు మాకు ఎలాంటి ఇబ్బందులు లేవు మా యొక్క వడ్లు ఎప్పటికప్పుడు లారీలతో మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేశారని రైతులు తమతో అన్నారని మాజీ మంత్రి తెలిపారు రైతుల గోస గురించి వెంటనే వనపర్తి జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి రైతుల వడ్లు వెంటనే లారీలు డీసీఎం లో టాక్టర్ల ద్వారా వడ్లను తరలించే ఏర్పాట్లు చేయాలని చెప్పామని మాజీ మంత్రి చెప్పారు ప్రకాష్ రావు రిటైర్డ్ పోలీస్ డి ఐ జి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో ప్రతి చెరువుకు ప్రతి గ్రామానికి చెరువులు నింపడానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఒప్పించి కాలువల ద్వారా చెరువులు నింపించారని అన్నారు ఏ గ్రామానికి వెళ్లిన రైతులు నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు సంపాదించారని అన్నారు వనపర్తి సంస్థానాదిశలో రాజారామేశ్వరరావు మాజీ ఎంపీ సరళ సాగర్ ను అప్పట్లో ఏర్పాటు చేయించారని సరళ సాగర్ ఏర్పాటు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ తెల్లదొరలకు నచ్చలేదని అందుకొరకని మంత్రి పదవి ఇవ్వలేదని వారు విమర్శించారు ప్రతాపరెడ్డి జయంతి ఈ వేడుకలలో జిల్లా టీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ అధ్యక్షులు పలస రమేష్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు ఏర్పుల అరుణ పలుస శ్రీకర్ గౌడ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఆర్ఎంపీ డాక్టర్ డానియల్ కవులు రచయితలు సామాజికవేత్త గంధం నాగరాజ్ గంధం పరంజ్యోతి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల్ చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు అనంతరం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రచించిన మన కల నిజం పుస్తకాలను పంపిణీ చేశారు

# వర్చువల్ డిజిటల్ మహానాడు రెండో రోజు విజయవంతం

**ఘనంగా ఎన్టిఆర్ జయంతి వేడుకలు**



**పరకాల, నేటిధాత్రి:** తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వర్చువల్ డిజిటల్ మహానాడు 2026 రెండో రోజు కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మహానాడు వర్చువల్ లైవ్ కార్యక్రమంలో పాల్గొనే ముందు తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ ఆధ్వర్యంలో పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకొని ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కటింగ్ చేసి,పండ్లు పంపిణీ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు చీదురాల రామన్న,గీసుగొండ మండల పార్టీ అధ్యక్షులు గూడ సంపత్ రెడ్డి,దామెర మండల అధ్యక్షులు నల్ల రవి,ప్రధాన కార్యదర్శి బూరి చేరాలు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ ఎం తిరుమలరెడ్డి...

**యుగ పురుషుడు ఎన్టీఆర్ కు ఘన నివాళులు..ఆర్సీపురంలో టిడిపి మహానాడు వేడుకలు విజయవంతం...**



**రామచంద్రపురం, నేటిధాత్రి:** తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ, మహామనిషి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి కొనియాడారు. గురువారం ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా రావిళ్ళవారిపల్లెలో ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, మండలంలోని మిట్టూరు కమ్యూనిటీ హాల్ లో రెండవ రోజు నిర్వహిస్తున్న మహానాడు ప్రాంగణంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రుల ఆత్మ గౌరవ నినాదంతో డిల్లీ సింహాసనాన్ని గడగడ లాడించి, తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం సాధించి, తెలుగువాడి పౌరుషాన్ని విశ్వ విఖ్యాతం చేసిన రాజకీయ దురంధరుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి లతా సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అప్పటి దుర్భర పరిస్థితుల్లో ప్రజల కనీస అవసరాలైన కూడు,(ఉచిత రేషన్)గూడు(పక్కా ఇల్లు),గుడ్డ (జనతా వస్త్రాలు)వంటి పేద ప్రజల కనీస అవసరాలను సమకూర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు మాట్లాడుతూ బీసీ లకు రాజ్యాధికారం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మహిళలకు విద్యా, రాజకీయాల్లో అవకాశాలు వంటి ఎన్నో రాజకీయ సంస్కరణలు చేపట్టారన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ సభ్యులంతా, క్రమ శిక్షణ కలిగిన సైనికులుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపిలోని 50 మంది సీనియర్ సిటిజెన్లను శాలువలతో ఘనంగా సన్మానించారు. సాయంత్రం నాలుగు గంటలకు టిడిపి కార్యకర్తల ఆనందోత్సవాల నడుమ మహానాడు కార్యక్రమం విజయవంతంగా ముగింపు పలికారు. మహానాడు విజయవంతానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి,ప్రధాన కార్యదర్శి గిరి నాయుడు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చేకూరు జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీలు డి బిందు మాధవి,టి కేశవుల నాయుడు, యువత అధ్యక్షుడు చేకూరు వెంకటప్రసాద్, టిడిపి మాజీ అధ్యక్షులు ఈ ఉమాపతి నాయుడు, కే నరసింహారెడ్డి, నీలకంఠ చౌదరి, కోరా హరి ప్రసాద్, పసుపులేటి విజయ్ కుమార్ రెడ్డి, బాదురు కోటేశ్వర్ రెడ్డి,బండి విజయ్ కుమార్ రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, టి మురళీమోహన్, రెడ్డప్ప నాయుడు,పి సురేష్ నాయుడు , ప్రభాకర్ రెడ్డి, బండి రమణారెడ్డి, సుగుణమ్మ, గుణసుందరి,గుర్రం దేవరాజు రెడ్డి,సి రవికుమార్, ముని రామిరెడ్డి,కాయం చంద్రబాబు యాదవ్, మల్లంపల్లి చిరంజీవి, మధుసూదన్ రెడ్డి, ధనంజయ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ఆనాటి బావులే, బాగుండే.



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, ఝరాసంగం మండలంలోని, కొల్లూరు గ్రామానికి, గత ప్రభుత్వం, మిషన్ భగీరథ పథకం ద్వారా, ఈ గ్రామానికి మంచి నీటి సరఫరా చేయలేక పోవడంతో, ఆనాటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ హయాంలో త్రవ్వించిన, వాటర్ షెడ్ బావిలోని నీటినే, నీళ్ల ట్యాంకులలో నిల్వ చేసి, ఇంటింటికి నల్లాల ద్వారా, ఈ నాటికి సరఫరా చేస్తున్నారు. వేసవికాలం రావడంతో, వాటర్ షెడ్ బావిలోని నీళ్ళు తగ్గిపోయాయి. రెండవది, గ్రామ ప్రజలందరికీ, మరియు పశువులకు, త్రాగునీటి అవసరాలు తీర్చేది, బోరు బావి, ఈ నీటిని తీసుకొని పోవుటకు వీలుగా, హనుమాన్ మందిర్ ముందు, నీటి తొట్టిని ఏర్పాటు చేశారు. ఇక్కడినుండే గ్రామ ప్రజలందరూ త్రాగునీటిని, తీసుకొని వెళ్ళతారు. గత నాలుగు రోజులనుండి, ఈ గ్రామంలో 3 ఫ్యూస్ కరెంట్ సరఫరా చేయలేక లేకపోడంతో, ఈ గ్రామం లో త్రాగునీటీ కొరత ఏర్పడింది. విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై, గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల నీటి కొరతను కొంత వరకు తీర్చాలంటే, దళిత వాడలో ఏ నాడో త్రవ్వి, రాతితో నిర్మించిన, రెండు బావులు ఇక్కడ ఉన్నాయి. ఈ బావులలోని నీటితోనే, ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు, ఇతర అవసరాలకు, ఈ నీటినే వాడుకున్నారు. ఎండలుముదరడంతో, ఈ బావులలోని నీళ్లు, అడుగంటాయి. కావున ప్రభుత్వ అధికారుల స్పందించి, ఈ బావులలోని పూడికను తీయించి, మరమ్మతులు చేయించినట్లయితే, గ్రామ ప్రజలకు, మరియు పశువులకు, నీటి అవసరాలు కొంతవరకు తిరుతాయని, గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి, ఈ రెండు బావులలోని, పూడికను తీయించాలని, ఈ గ్రామానికి నిరంతరయంగా కరెంట్ సరఫరా

# భూగర్భ జలాల భివృద్ధికి సర్పంచ్ కృషి అభినందనీయం.,

**వర్షాలతో నిండిన చెక్ డ్యాములు**



**జహీరాబాద్, నేటిదాత్రి:** జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి గ్రామ సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. బుధవారం అల్గోల్ గ్రామ అభివృద్ధి దిశగా బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ శ్రీ చల్లా శ్రీనివాన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటున్నాయి. సర్పంచ్గా ఎన్నికైన కేవలం నాలుగు నెలల్లోనే గ్రామంలోని భూగర్భజలాల మట్టాన్ని పెంచేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామ పరిసర ప్రాంతాల్లో రెండు చెక్ డ్యాములు నిర్మాణం చేపట్టారు. ఒకటి స్మశాన వాటిక సమీపంలో, మరొకటి సిద్ధారెడ్డి పొలం దగ్గర నిర్మించారు. బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు ఈ చెక్ డ్యాములు పూర్తిగా నిండిపోవడంతో గ్రామంలో నీటి నిల్వలు పెరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ చల్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని భూగర్భ జలాల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రైతులకు, గ్రామ ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలిగే విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామాభివృద్ధి, నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న సర్పంచ్ చర్యలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# శాప్ స్పోర్ట్స్ అకాడమీ 2026" రైఫిల్ షూటింగ్, లాన్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి ఎంపికలు...



**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ స్పోర్ట్స్ అకాడమీ, 2026" రైఫిల్ షూటింగ్, లాన్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి ఎంపికల ఈ రోజు శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా ప్రారంభమైనాయి. 15 సంవత్సరాల నుంచి 19 వరకు గల బాలబాలికలు రైఫిల్ షూటింగ్, లాన్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి ఎంపికల నిర్వహిచబడాయి. ఈ ఎంపికల కు క్రీడాకారులు, శిక్షకులు, సిబ్బంది మరియు తల్లితండ్రులు కలిపి సుమారు 100 మంది పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎపికేనా క్రీడాకారులు ఎంపికైన అభ్యర్థులకు క్రీడా సదుపాయాలు కల్పించబడును. రాష్ట్ర స్థాయిలో ఎపికేనా క్రీడాకారులు కారుల వివరాలు త్వరలో తెలియజేయబడును. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్. శశిధర్ మాట్లాడుతూ,జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులు గుర్తించి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడం ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

# తెలుగు ప్రపంచ సాంస్కృతిక మహా సభలకు డ్యాన్సర్ ఈ. భారతి కి ఆహ్వానం.



**జహీరాబాద్, నేటిధాత్రి:** రాజమండ్రి లో జరిగే ప్రపంచ సాహిత్య సంస్కృతిక మహా సభలకు గుండె నెమ్లి గ్రామం. కామారెడ్డి జిల్లా డ్యాన్సర్ ఎమ్మి భారతి ఎంపికయ్యారు.రాజమండ్రిలో జూన్ 6.7 తేదీలో సాహిత్య సంస్కృతిక కార్యక్రమంలో ఎమ్మి భారతి నీ ఆహ్వానించారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదిక ద్వారా అత్యంత వైభవంగా రెండురోజుల పాటు జరిగే ఈ మహాసభలు కేవలం సాహిత్యం కాకుండా వివిధ సంస్కృతిక రంగాలలోకూడ కూచిపూడి. భరతనాట్యం. బుర్రకథ. వివిధ రంగాలవారికి ఆహ్వానం పలికింది . ఈ ప్రపంచ మహాసభలకు ఎమ్మి భారతినీ ఎంపిక చేయడం ఎంతో గర్వకారణం అతి చిన్న వయసులోనే హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఎన్నో ప్రదర్శనలు చేర్చి సుమారు 30 కి పైగా అవార్డ్ లు సొంతం చేసుకుంది. న్యూస్ చానల్ లో యాంకర్ గా విధులు నిర్వహిస్తూ అటు చదువుకుంటూ డిగ్రీ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఒక మంచి నృత్యం తో అందరినీ ఆనందపరుస్తానని పత్రికా ముఖంగా భారతి తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు జీ. ఈశ్వరి భూషణం. జాతీయ ప్రణాళికా అధికారి డా. టి పార్థసారథి. ఆహ్వానం మేరకు ఎమ్మి భారతి ప్రపంచ మహా సభలో మంచి జానపద నృత్యం తో మంచి పేరు తెచ్చుకుంటానని. ఈ ప్రపంచ మహా సభలలో సుమారు నాలుగు వేలమంది సాహిత్య సంస్కృతిక మిత్రులు కలుసుకుంటున్నామని ఇది చరిత్రలో చిర స్థాయిగా నిలిచే మహోత్సవంగా జరుగుతుందని ఎమ్మి భారతి ఆర్థిక ముఖంగా తెలిపారు,

# రానున్న సంస్థాగత ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయండి...



**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్...**

**గంగాధర, నేటిధాత్రి:** రానున్న సంస్థాగత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పార్టీ విజయాన్ని కృషి చేయాలని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. చిత్తూరు జిల్లా, కార్వేటి నగరం మండల కేంద్రంలో హిందూ ముస్లిం కళ్యాణ మండపం లో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ వారి చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగువారి ఆత్మగౌరవాన్ని తెలిపిన మహా పురుషుడు నందమూరి తారకరామారావు వారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఐకమత్యంతో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి ఎన్నికల్లో దేశం పార్టీ గణ విజయానికి కృషి చేయాలి అన్నారు. కార్వేటి నగరం మండలం తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వర్గ విభేదాలు లేకుండా గ్రామాన్ని పంచాయతీని, మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజా, రాష్ట్రపొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగేశ్వరరాజు, సింగిల్ విండో అధ్యక్షులు జనార్ధన్ రాజు,పరిశీలకు జయప్రకాష్, రాజేందర్ రెడ్డి , బీగాల రమేష్ హేమంత్ రెడ్డి,రవి యాదవ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రపంచ సాహిత్య మహాసభలకు పి వి భైరవన్ శర్మ కు ఆహ్వానం.



**జహీరాబాద్, నేటిధాత్రి:** రాజమండ్రి లో జరిగే తెలుగు ప్రపంచ సాహిత్య మహా సభలకు కవి. ప్రముఖ రచయిత .గాయకుడు. పి వి భైరవన్ శర్మ ను ప్రపంచ తెలుగు మహా సభలకు ఎంపికయ్యారు.రాజమండ్రి లో జూన్ 6.7 తేదీల్లో వర్తమాన సాహిత్య కవితా రచనలో పి వి భైరవన్ శర్మ ను ఆహ్వానించిన గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదిక ద్వారా అత్యంత వైభవంగా రెండురోజుల పాటు జరిగే ఈ మహాసభలు కేవలం కార్యక్రమాల సమాహారం మాత్రమే కాకుండా తెలుగు భాష సాహిత్య సంపదను ప్రపంచ స్థాయిలో ప్రదర్శించే అక్షర మహోత్సవంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రచయిత పి వి భైరవన్ శర్మ ను ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమానికి తన రచనలను కవితా గానంతో మమ్ములను అందరినీ ఆనందిపచేయాలని నిర్వాహకులు .శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు జీ. ఈశ్వరీ భూషణం. జాతీయ ప్రణాళికా అధికారి డా. టి.పార్థసారథి. ఆహ్వానం మేరకు పి వి భైరవన్ శర్మ తెలుగు కేవలం ఒక భాషమాత్రమే కాదని ఇది ఒక జాతి సంస్కృతికి చిరునామా అని భావాలు భాషా భవిష్యత్తుకు వెలుగు ఇచ్చే అక్షర దీప్తి అని తెలుగు మహా సభల ద్వారా ఈ దీప్తి మరింతగా విస్తృతంగా వెలుగుతుందని పత్రికాముఖంగా కవి. రచయిత పి వి భైరవన్ శర్మ తెలిపారు ఈ ప్రపంచ మహాసభలో సుమారు నాలుగు వేలకు పైగా సాహిత్య. సాంస్కృతిక మిత్రులు కలుస్తున్నారని ఇది చరిత్రలో చిర స్థాయిగా నిలిచే మహోత్సవంగా జరుగుతుందని తెలిపారు

# నీటి బోర్వెల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణం వస్తాపూర్ వార్డులో నం 3 లో నూతన నీటి సౌకర్యం గురించి బోర్ ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఉజ్వల రెడ్డి వారితో పాటు కార్యక్రమంలో కౌన్సిలర్ జి.శ్రీధర్ రెడ్డి సీనియర్ నాయకులు పి. శ్రీకాంత్ రెడ్డి జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, సి డి సి డైరెక్టర్ మల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు అశ్విన్ పాటిల్ కే భీమయ్య మాజీ ఎస్సీ సెల్ నాయకులు నాతనీయల్ నరేష్ బబ్లు పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మాజీ బిఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి పై తప్పుడు విమర్శలు మానుకోవాలి.



**సిద్ధిపేట, నేటిదాత్రి:** బికందూరి అయిలయ్య బీసీ జిల్లా అధ్యక్షులుబి కొండపాక మండల పార్టీ అధ్యక్షులు లింగారావు తో కలిసి వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది...ఈ సందర్భంగా బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య మాట్లాడుతూ ఎటూ పని తోచని బి ఆర్ యస్ నాయకులు పని కట్టుకుని గుంపులుగా ఏర్పడి కాంగ్రెస్ పార్టీ పై నాయకుల పై మాట్లాడడం విడ్డురంగా ఉందని హెద్దేవ చేశారు...ముఖ్యంగా కొండపాక మండల మాజీ బి ఆర్ యస్ అధ్యక్షుడు నూనె కుమార్ మా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సిరెడ్డి పై డిసిసి సిద్దిపేట అధ్యక్షులు ఆంక్ష రెడ్డి పై అర్ధాయితం లేని తప్పుడు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు // నర్సారెడ్డి ని ప్రశ్నించే ముందు మన గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ఏం చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు // ఒక ఎమ్మెల్యేగా ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా రాకపోవడం మీకు కనిపిస్తలేదా అని అడిగారు // పక్క నియోజకవర్గం ఎమ్మెల్యేలు వద్ద కొనుగోలు కేంద్రాలలో పర్యటించి రైతుల కష్టాలకు అండగా నిలుస్తుంటే కెసిఆర్ ఒక ప్రతిపక్ష నేతగా ఉండి ఫామ్ హౌజ్ కి మాత్రమే పరిమితంయ్యారని గుర్తు చేసారు // బయటికి వచ్చి అధికారుల తో కలిసి పని చేస్తే కొనుగోల్లు మరింత వేగంగా కొనసాగుతాయని గుర్తు చేసారు // కెసిఆర్ గజ్వేల్ మీరూ గా జీతం తీసుకుంటున్నాడు కానీ ప్రజల కష్టాలు కనిపించడం లేదా అన్నారు // ఇవన్నీ పక్కన పెడితే ఏ పదవులు లేని నర్సారెడ్డి, అంక్ష రెడ్డి లను గూర్చి మాట్లాడడం నీకు సోయి తప్పినట్టుగా ఉందన్నారు // ప్రజలల్లో ఉంటూ వారి కష్టాలను తెలుసుకొని సాధ్యమైనంత గా చేదోడువాదోడుగా ఉంటూ ప్రజలకు చేతనైనంత సేవ చేస్తున్నారని తెలిపారు // నర్సారెడ్డి రైతుల కోసం పోరాడితే అధికారులు నువ్వు ఎమ్మెల్యే వి కాదంటూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఎమ్మెల్యే బయటికి రాక రైతుల కష్టాలను తోలుబొమ్మలాట చూస్తున్నారని మండిపడ్డారు // నిజంగా మీకు రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశం ఉంటే వెళ్లి ఫామ్ హౌస్ వద్ద బయటికి రమ్మని ధర్నాలు చేయాలని నూనె కుమార్ కు సూటిగా సవాల్ విసిరారు // ఒక్కసారి ప్రజా ప్రతినిధి కానీ నువ్వు నోరుంది కాదా అని నర్సారెడ్డి , ఆంక్ష రెడ్డి లా గూర్చి మాట్లాడడం. మానుకోవాలన్నారు //

**అలాగే.....** టిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రతాప్ రెడ్డి కాలిగా ఉండలేక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్టాండ్ ను పార్శిలీస్తూ ప్రభుత్వంపై ఆరోపణలు ఏ హోదా తో చేస్తున్నారని అర్థం కావడం లేదన్నారు // బస్టాండ్ ఓపెన్ చేయాలంటే మన ఎమ్మెల్యే కేసీఆర్ రావాలనే సోయి లేకపోవడం హాస్యాస్పదం అన్నారు // ఈ పనులు పూర్తి చేయాలంటే ఎమ్మెల్యే ఎవరు ఎమ్మెల్యే విధులు ఏంటి అన్ని తెలుసుకొని మాట్లాడిన్నారు // బిజెపి తాన అంటే తందానా లా బిజెపి వాళ్లు ఆర్డిఓ ఆఫీస్ ముందు కళ్యాణ లక్ష్మి చెక్కు , షాదీ ముబారక్ చెక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తలేరని గొంతు చించుకువడం మాని పక్క నియోజకవర్గాలు ఆలేరు, సిద్దిపేట, దుబ్బాకజనగామ ల ను చూసి రావాలన్నారు // వారి నియోజకవర్గాల్లో కల్యాణ లక్ష్మి చెక్కులు షాదీ ముబారక్ చెక్కులు అక్కడున్న స్థానిక ఎమ్మెల్యేలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు // మీరు మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు మాని మన ఎమ్మెల్యే కెసిఆర్ ని ప్రశ్నించండిఅని అడిగారు // మరి పక్క నియోజకవర్గాలలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదా వారికి అక్కడ ఎందుకు చెక్కులు పంపిణీ జరుగుతున్నాయని ప్రజలు అర్థం చేసుకోలేరా అని అడిగారు // బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అనడానికి ఇదే నిదర్శనం గా గజ్వేల్ నియోజకవర్గం లో కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఉండి చెక్కుల ఫైల్ మీద సంతకాలు పెట్టి పంపిస్తే ప్రజలకు అందుతాయన్నారు // ఇలాంటివి చేయకపోగా కాంగ్రెస్ ప్రభుత్వం పై నర్సారెడ్డి, ఆంక్ష రెడ్డి ల పైన తప్పుడు విమర్శలు, ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నానన్నారు // ఈ సమావేశంలో బందారం సర్పంచ్ గంగాధర్ వెలికట్ట సర్పంచ్ మానస సురేందర్రావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు పరశురాములు కొండపాక మండలం మాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదర్షన్ పలువురు పాల్గొన్నారు //

# దశాబ్దాల నిరీక్షణకు తెర.. గణపవరం, కాపుగల్లుల మధ్య నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

## 1.50 కోట్లతో నూతన బ్రిడ్జి నిర్మాణం: తీరనున్న స్థానికుల దశాబ్దాల కల!



**కోదాడ, నేటిధాత్రి:** గణపవరం, కాపుగల్లు గ్రామాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చటానికి (సిఆర్ ఆర్) 1.50 కోట్ల రూపాయల నిధులతో కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవతో రెండు గ్రామాల రాకపోకల సౌలభ్యం కోసం అంతర గంగా వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణ భూ పూజ కార్యక్రమాన్ని గణపవరం గ్రామ సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య లు ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి స్నేహ మాట్లాడుతూ. రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రజల చిరకాల డిమాండ్లను నెరవేర్చడానికి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల చొరువతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండలం అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ కోటేశ్వరరావు, వార్డు మెంబర్లు బండి చినకోటయ్య, బొర్ర అరుణ, పిడమర్తి కరుణ, గోట్టిముక్కల ఇందిరా, కాపుగల్లు గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి ఎస్ హిమబిందు సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టా వెంకటరావమ్మ రామిరెడ్డి , మాజీ సర్పంచ్ వి. గురవయ్య, దేవాలయ చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి, తొండపు సతీష్, జాబిశెట్టి నాగ ప్రసాదు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని శ్రీను, ధర్మకర్త నాగేశ్వరరావు,కరుణాకర్ రెడ్డి, పోశం కృష్ణయ్య, పి శ్రీను, బొర్రా మధు,ఆదిరెడ్డి,ధనమూర్తి, లక్ష్మయ్య, ఎం.శ్రీను, రవీందర్ రెడ్డి, కిట్టయ్య, ఇంటి శ్రీను, గోపి రెడ్డి, కె. వెంకటేశ్వర్లు, జి. సత్యనారాయణ, ఉపేందర్ యువకులు నాయకులు ప్రజా ప్రతినిధులు పెద్దలు పాల్గొన్నారు.

# త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపం బక్రీద్



**వరంగల్, నేటిధాత్రి:** మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్ నగరంలోని ఎల్బీనగర్, మట్టెవాడ, ఫోర్ట్ వరంగల్ ఈద్గాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండా సురేఖతో పాటు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు మంత్రి కొండా సురేఖ, కొండా మురళీధర్ రావులను



శాలువాలతో సత్కరించి ఘనంగా గౌరవించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కు విధేయతకు ప్రతీక అని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులుగా భావించి ఈద్గా ప్రార్థనలకు ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు, కమిటీ సభ్యులకు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ఎంతోమంది ముస్లింల జీవితాల్లో మార్పు వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించిన మంత్రి సురేఖ, తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈద్ ఉల్ ఆధా బక్రీద్ పర్వదిన వేడుకల్లో పాల్గొన్నా

## మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా సమీపంలో నిర్వహించిన బక్రీద్ పండుగ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు డా॥ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, సౌభ్రాతృత్వం, శాంతి మరియు ఐక్యత సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆనందంగా, ఐక్యంగా పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మన్ తన్వీర్ , జహీరాబాద్ మునుసిపల్ ఛైర్మన్ మహమ్మద్ యూనుస్ , పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు , మాజీ వైస్ చైర్మన్ ఖాజా గారు, కౌన్సర్ జహంగీర్ ,మహేష్ ,ఏ.యం.సి. డైరెక్టర్ శేఖర్ ,కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు ,మొయిజ్ ,ఇనాయత్ ,ఇస్మాయిల్ ,తదితరులు పాల్గొన్నారు..

# మొగులపల్లి లో ఘనంగా బక్రీద్ సంబరాలు

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులులి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** పవిత్ర బక్రీద్ పండుగను మొగుళ్ళపల్లిలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా మసీదులు తెల్లవారుజామున నుంచే భక్తులతో ప్రార్థనలు మొదలయ్యాయి. కొత్త దుస్తులు ధరించిన చిన్నారులు, యువకులు,వృద్ధులు పెద్ద సంఖ్యలో మసీదులకు చేరుకొని ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు.మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో దేశంలో శాంతి,సామరస్య వాతావరణం నెలకొనాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. బక్రీద్ పండుగ త్యాగానికి,మానవత్వానికి ప్రతీక అని మత గురువులు తమ సందేశాల్లో పేర్కొన్నారు.సమాజంలోప్రేమ,పరస్పర గౌరవం,సహనం పెంపొందించాలని సూచించారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

## ప్రజల్లో కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకత..పరిపాలనలో కాంగ్రెస్ విఫలం....ప్రజా పాలన పేరుతో సర్కారు నియంతృత్వ ధోరణి....మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్...రైతుల పక్షాన మాట్లాడిన ఆర్టీసీ డ్రైవర్ సస్పెన్షన్ దుర్మార్గం....విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేత దానవేణి తిరుపతి....



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు పరిపాలనలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరుగుతున్నందున ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ నేత దానవేణి తిరుపతి జోస్యం చెప్పారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శించారు. ధాన్యం కొనుగోలు అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్ పై సస్పెన్షన్ విధించడం దారుణమన్నారు. వరిధాన్యం కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ కార్యకర్తలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలుగా నియమించుకుని రైతాంగాన్ని విపరీతమైన దోపిడీకి గురిచేస్తుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# పులిగోరు' చే టీడీపీ సీనియర్ కార్యకర్తలకు సన్మానం..



**తిరుపతి, నేటిధాత్రి:** తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అదే పార్టీలో కొనసాగుతున్న పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాలను బహూకరించారు. మహానాడు రెండవ రోజు అయినా గురువారం టిడిపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు,తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నందమూరి తారక రామారావు అభిమానులుగా, తిరుపతి నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులతో నిమిత్తం లేకుండా కేవలం నందమూరి తారక రామారావు పై ఉన్న అభిమానంతో పార్టీ కార్యకర్తల్లా కాకుండా సుశిక్షితులైన సైనికుల్లాగా పార్టీ అభివృద్ధి కోసం, అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తూనే ఉన్నారని కొనియాడారు. అలాంటి వారిని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మరువదని, వారికి రాబోయే రోజులలో పార్టీలో సముచిత స్థానం గౌరవం లభిస్తాయని పులిగోరు మురళీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని ఆయన శాలువాతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. సన్మానం స్వీకరించిన వారిలో సూరా సుధాకర్ రెడ్డి, రామదాసు ముని రామయ్య,గాలి రాజేంద్రనాయుడు, టీటీడీ ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ మధు, దుర్గాప్రసాద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు పార్టీ నేతలు దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, ఈతమాకుల హేమంత్ యాదవ్ గంజి సుధాకర్ రెడ్డి చింతా భరణి యాదవ్, ఎస్ వి ఎం వెంకటేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# తిరుపతి ఎంఆర్ పల్లిలో ఘనంగా మహానాడు వేడుకలు..

## ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..



**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఎంఆర్ పల్లి 6వ క్లస్టర్ లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పండుగ వర్చువల్ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. 6వ క్లస్టర్ ఇంచార్జ్ సురా సుధాకర్ రెడ్డి, కో-క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే హేమంత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా, డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి డా, డాలర్స్ దివాకర్ రెడ్డి మరియు ఇతర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహానాడు పండుగను పురస్కరించుకుని కార్యకర్తల ఉత్సాహ నడుమ తుడా చైర్మన్ డా,డాలర్స్ దివాకర్ రెడ్డి కేక్ కట్ చేసి, అక్కడున్న పార్టీ శ్రేణులకు మరియు ప్రజలకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మహానాడు వేడుకల్లో స్థానిక టీడీపీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యువత మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.. ఈద్గాలో ప్రత్యేక నమాజ్



**నర్సంపేట, నేటిధాత్రి:** బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మాదన్నపేట రోడ్డు ఈద్గాలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. జామా మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన ఈ కార్యక్రమంలో మత గురువు ముక్తి మహబూబ్ నమాజ్ చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మానవుడు తప్పుడు ఆలోచనలు, మోసాలను, మోసపూరిత వాగ్దానాలను బహిష్కరించాలని, నీతి నిజాయితీగా ఉంటూ సామాజిక సేవలో భాగస్వాములై చెడును త్యాగం చేస్తూ మంచి వైపు ఉండాలని సూచించారు. తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు షేక్ జావిద్ మాట్లాడుతూ, ప్రతి ముస్లిం మంచితనం, మానవత్వంతో మెలగాలని, కుల మతాలకతీతంగా సేవా భావం కలిగి ఉండాలని కోరారు. నమాజ్ అనంతరం ముస్లింలు స్మశాన వాటిక కబ్రస్తాన్‌కు వెళ్లి చనిపోయిన బంధువులకు పూలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ కులమతాలకతీతంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇళ్లకు వెళ్లి కుర్బాని కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో జామా మస్జీద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బేగ్, కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్, కార్యదర్శి యాకూపాషా, ఉపాధ్యక్షులు అఖిల్, జలీల్, ఖలీల్, కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి....యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు...మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్....

**అమరావతి, నేటిధాత్రి:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. మహానాడులో ఎన్టీఆర్‌కు ఘన నివాళిగురువారం మంగళగిరిలో రెండో రోజు జరుగుతున్న మహానాడు వేడుకల్లో ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ల నుంచి భారీగా పార్టీ శ్రేణులు మహానాడుకు తరలివచ్చాయి. భారతరత్న ఇవ్వాలని తీర్మానంఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టారు. దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు డిమాండ్ చేశారు. తెలుగు ప్రజల మనోభావాలను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రైతులకు అండగా నిలిచిన ఎన్టీఆర్ఎన్టీఆర్ పాలన రైతులకు అండగా, మహిళలకు భరోసాగా, కార్మికులకు అభయంగా నిలిచిందని చంద్రబాబు కొనియాడారు. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. 1983లోనే యువతకు రాజకీయాల్లో స్థానం కల్పించారని గుర్తుచేశారు. మహిళలకు ఆస్తి హక్కులుమహిళలకు ఆస్తి హక్కులు కల్పించిన తొలి నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో సమర్థ నాయకత్వాన్ని తీర్చిదిద్దేందుకు కార్యాచరణ కొనసాగుతోందని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాన్ని మరోసారి కోరదామని పేర్కొన్నారు. ఆత్మగౌరవానికి ప్రతీకతెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎన్టీఆర్ నిలిచారని సీఎం అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్రదేశ రాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం పార్టీని జాతీయ స్థాయిలో ప్రభావవంతమైన శక్తిగా తీర్చిదిద్దారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో కూడా టీడీపీ కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు. సాధారణ ఉద్యోగి నుంచి ముఖ్యమంత్రి వరకుసాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ రంగంలో అగ్రనటుడిగా ఎదిగి, ఆ తర్వాత ప్రజల కోసం పార్టీ స్థాపించి ముఖ్యమంత్రిగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమైందని చంద్రబాబు ప్రశంసించారు. "సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు" అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతికి చిరస్థాయి ప్రేరణరైతుబిడ్డగా ప్రారంభమైన ఎన్టీఆర్ ప్రయాణం సినీ రంగంలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడి పాత్రల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించే స్థాయికి చేరిందని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

# రేపు గుడేప్పాడ్‌లో కాంగ్రెస్ బీఎల్ఏల శిక్షణ

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం....ఎంపీ కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాలతో పాటు జిల్లా నేతలు హాజరు...గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ...



**గీసుకొండ, నేటిధాత్రి:** ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్‌కు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ అన్నారు. ఈ నెల 29 న ఉదయం 10 గంటలకు ఆత్మకూరు మండలం గుడేప్పాడ్ క్రాస్ రోడ్ వద్ద గల ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఈ శిక్షణ జరగనుంది. కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అయూబ్, టీపీసీసీ పరకాల నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ పులి అనిల్ కుమార్, రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకులు హాజరుకానున్నారని శివ తెలిపారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల, పట్టణ, గ్రామ, డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచులు, కాంటెస్టెడ్ సర్పంచులు, కౌన్సిలర్లు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ కోరారు.

neti_dhatri | Netidhatri TV | netidhatri | Netidhatri News | 29-05-2026 | నేటిధాత్రి



# ప్రజల బలహీనతలతో ఆట..
# పార్టీల ఎన్నికల వేట

## జనం బలహీనతలు ఓట్లు చేసుకుందా!





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- అలవి కానీ హామీలిచ్చి గెలుద్దాం!
- ఇప్పుడైతే నమ్మిద్దాం... గెలిచి డబ్బులేదందాం!?
- రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న ఎన్నికల బాట.
- నిజం చెబితే జనం నమ్మడం లేదు.
- అబద్దాలు చెప్పకపోతే గెలిచే పరిస్థితి లేదు.
- రాజకీయ వ్యూహకర్తలు కూడా ఇదే చెబుతున్నారు.
- రాజకీయ పార్టీలు అదే నమ్మి ప్రచారం చేసుకుంటున్నారు.
- ఎవరు ఎన్ని ఎక్కువ హామీలు ఇస్తున్నారనేదే జనం ఆలోచిస్తున్నారు.
- ఉచిత పతకాలు అందుతాయనే ప్రజలు ఆశ పడుతున్నారు.
- అన్ని అమలు కాకపోయినా ఏ ఒక్కటైనా అందక పోతుందా అనుకుంటున్నారు.
- 2014 కు ముందు ఏపీ లో జగన్ నిజం చెప్పారు.. ఓడిపోయారు!
- చంద్రబాబు ఆ ఎన్నికల్లో గెలిచినా అమలు చేయలేదు?




- తమిళనాడు కొత్త సీఎం విజయ్ మొదటి రోజే మోసం మొదలు పెట్టారు.
- ఖజానా ఖాళీ అని చెప్పకనే చెప్పేశారు.
- ఎన్నికల ముందు రూ. 10 లక్షల కోట్ల అప్పు గురించి విజయ్ కి తెలియదా?
- విజయ్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే రూ. 10 లక్షల కోట్లు కావాలి.
- ఎన్నికల ప్రచారంలో అలవికాని హామీలు ఎందుకిచ్చినట్లు?
- ఎన్నికల ముందు ప్రజలు అతిగా ఆశలు పెట్టుకోవద్దని ఎందుకు చెప్పానట్లు!

ఆలోచించుకోవడానికి కూడా అప్పటి రాజకీయ పార్టీ తెలుగుదేశం కారణం. ఉచిత కరంటు ఇవ్వడం అంటే కరంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవడమే అని తెలుగుదేశం చెప్పింది. కాని అదే కాంగ్రెస్ పార్టీ 2004 ఎన్నికల్లో మళ్లీ ఉచిత కరంటు ఇస్తామంటే నమ్మారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులకు ఉచిత కరంటు ఇచ్చారు. దాంతో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీల




- 2019 అలవికాని హామీలిచ్చారు.. గెలిచారు.
- అధికారంలోకి వచ్చి జగన్ చేతులెత్తేశారు.
- మళ్లీ చంద్రబాబు మళ్లీ అదే దారి ఎంచుకున్నారు.. గెలిచి పాలిస్తున్నారు.
- తెలంగాణలోనూ అదే జరిగింది.. 2014 కేసీఆర్ అలాగే చెప్పి గెలిచారు.
- 2023 లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇచ్చారు!
- వంద రోజుల్లో అమలు చేస్తామని మాట ఇచ్చి గెలిచారు.
- లంకే బిందెలు ఉన్నాయనుకున్నాం.. కానీ కుండలు కూడా లేవని తెల్చేశారు.
- ఇలా హామీలివ్వడం.. ఎన్నికల్లో గెలిచి మాట మార్చడం అందరూ నేర్చుకుంటున్నారు.
- అలాంటి హామీలు అమలు సాధ్యమా కాదా అని ప్రజలు కూడా ఆలోచించడం లేదు.
- అలవికాని హామీలు ఆచరణ సాధ్యం కాదని ఏ ఒక్క మేధావి చెప్పడు.
- ఏ మీడియా ఎన్నికల నాడు ప్రజలను చైతన్యం చేయదు.
- ఎన్నికల ప్రచార ప్రకటనలు వస్తే చాలు.. మీడియాకు అదే పదివేలు?
- గతంలో ఎన్నికలకు ఏడాది ముందు నుంచి మేధావులు ప్రజలను చైతన్యం చేసేవారు.

- ఎన్నికల హామీలకు చట్ట బద్దత కల్పించాలి?
- ఎన్నికల హామీలు రాజ్యాంగ బద్దం చేయాలి!
- ఎన్నికల హామీలు తప్పితే పాలకులకు శిక్షలు పడేలా చట్టం రావాలి!
- అది సాధ్యమయ్యే పని కాదు.. ఏ పార్టీ ఒప్పుకోదు.
- ప్రజలు మారనంత కాలం రాజకీయాలు మార్చడం కష్టం.

- విస్తృతంగా సభలు సమావేశాలు ఏర్పాటు చేసేవారు.
- ఇప్పుడు మేధావులు కూడా పార్టీల పరంగా చీలిపోయారు.
- మేధావులు కూడా మేతకు అలవాటు పడ్డారు.
- పదవుల కోసం ఆరాట పడుతున్నారు.
- మేధావి తనాన్ని అమ్ముకుంటుంటున్నారు.
- ప్రజలను పార్టీల పరంగా తప్పు తోవ పట్టిస్తున్నారు.
- సోషల్ మీడియా నిజాలు చెప్పాలని చూసినా సాధ్యం కావడం లేదు.
- ప్రజలు కూడా అసత్యాలనే సత్యాలనుకుంటున్నారు.
- నిజాలు చెప్పే వారిని అబద్దాల కోరులనుకుంటున్నారు!

హైదరాబాద్, నేటిధాత్రి:

ఓడ ఎక్కెముందు ఓడ మల్లన్న, ఓడ దిగిన తర్వాత బోడ మల్లన్న అనే సామెతను దేశంలో రాజకీయ పార్టీలు నిజం చేస్తున్నాయి. ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసినుట్లు చేస్తున్నాయి. జనం బలహీనతలను ఆసరా చేసుకుంటున్నాయి. అధికారంలోకి వచ్చి మాట మార్చుతున్నాయి. అలవి కాని హామీలిస్తున్నారు. ఖచ్చితంగా అమలు చేస్తామని ఊదరగొడుతున్నారు. జనం నమ్మేలా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో గెలిచి తర్వాత అమలుపై నీలినీడలు కమ్మేస్తున్నారు. పేదల జీవితాలను త్రిశంకు స్వర్గంలోకి నెట్టేస్తున్నారు. ఇప్పుడైతే గెలుద్దాం. తర్వాత అమలు సంగతి చూద్దామన్నట్లు తయారౌతున్నారు. ఇది ఇప్పుడు అలా మాయ మాటలు చెప్పి అధికారం లోకి రావడమే నయా ట్రెండ్ అనుకుంటున్నారు. పాపం అమాయక ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తున్నారు. ప్రజల బలహీనతలతో ఆటలాడుకుంటున్నామన్న భావన అసలే లేకుండా పోతున్నారు. పైగా జనం నిజం చెబితే వినడం లేదు. హామీల వర్షం కురిపించని పార్టీలను జనమే నమ్మడం లేదు. అలవి కాని హామీలను ఇచ్చే పార్టీలనే నమ్ముతున్నారు. గతంలో ప్రజలు పార్టీలు ఇచ్చే హామీలను బేరీజు వేసుకునేవారు. సాధ్యమౌతుందా? లేదా? అని బాగా ఆలోచించుకునేవారు. అప్పటి బలహీనతలను అప్పుడు అలా వాడుకున్నారు. ఇప్పటి రోజులను బట్టి ఇప్పుడు అలాగే రాజకీయ ఆట ఆడుతున్నారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఉచిత కరంటు ఇస్తామని ప్రచారం విస్తృతంగా చేసింది. అయినా జనం నమ్మలేదు. ఎందుకంటే అప్పుడున్న కరంటు కష్టాలతో బిల్లులు చెల్లిస్తుంటేనే కరంటు సరిగ్గా రావడం లేదు. ఎంత బిల్లులు చెల్లించినా, ఎప్పుడు వస్తుందో, ఎప్పుడో పోతుందో తెలియడం లేదు. అలాంటప్పుడు ఉచిత కరంటు అనేది సాధ్యం కాదని జనం నిర్ణయించుకున్నారు. అలా ప్రజలు ఆలోచించుకోవడానికి కూడా అప్పటి రాజకీయ పార్టీ తెలుగుదేశం కారణం. ఉచిత కరంటు ఇవ్వడం అంటే కరంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవడమే అని తెలుగుదేశం చెప్పింది. కాని అదే కాంగ్రెస్ పార్టీ 2004 ఎన్నికల్లో మళ్లీ ఉచిత కరంటు ఇస్తామంటే నమ్మారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులకు ఉచిత కరంటు ఇచ్చారు. దాంతో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీల మీద జనం నమ్మకం పెట్టుకున్నారు. అప్పటి నుంచి ఎన్నికల హామీలను నమ్ముతూ వస్తున్నారు. అలా జనం నమ్మకాన్ని ఎన్నికల్లో ఓట్లుగా మల్చుకుంటున్నారు. ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతున్నారు. 2014 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. తెలంగాణలో తొలిసారి అధికారంలోకి వచ్చింది. ఏపిలో తెలుగుదేశం కూడా అలాంటి హామీలు ఇచ్చే అధికారంలోకి వచ్చింది. ఏపిలో అలవి కాని హామీలను ఇవ్వలేను అని చెప్పిన జగన్‌ను ఆ ఎన్నికల్లో ఓడించారు. తర్వాత ఎన్నికల్లో అదే జగన్ ఓట్ల కోసం అబద్దాలు చెప్పారు. గెలిచారు. ఇలా జనం నమ్మడం అలవాటు చేసుకున్నారు. రాజకీయ పార్టీలు మోసం చేయడం నేర్చుకున్నారు. దాంతో ప్రజలకు కూడా ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో కూడా అర్థం కాకుండాపోతోంది. తాజాగా తమిళనాడు ఎన్నికల్లోనూ అదే జరిగింది. ఇంకా పరిపాలన మొదలు కాకముందే ఆ రాష్ట్ర సిఎం. విజయ్ మొదటి రోజే తన నుంచి ఎక్కువగా ఆశించొద్దు! అని ప్రకటించారు. ఖజానా ఖాళీగా వుందన్నారు. గత పాలకులు ఇప్పటికే రాష్ట్రంలో 10లక్షల కోట్ల రూపాయల అప్పులు చేశారు. వాటి భారమే గుదిబండగా వుందన్న అర్థం వచ్చేలా విజయ్ మాట్లాడారు. మరి ఎన్నికల ముందు విజయ్‌కు ఈ విషయం తెలియదా? గత రెండు సంవత్సరాల క్రితం విజయ్‌పార్టీ ప్రకటించారు. సినిమాలు మానేశారు. పూర్తిగా రాజకీయాలు చేస్తూ వచ్చారు. కాని ఏనాడు రాష్ట్ర ఆర్ధిక స్థితి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. స్టాలిన్ ప్రభుత్వాన్ని నిందిస్తూ పోయారు. అవినీతి పాలన అంతం చేస్తానన్నారు. నీతి వంతమైన పాలన చెబుతూ వచ్చారు. కాని అలవి కాని హామీలు తాను ఇవ్వనని, మేలైన సంక్షేమం అందిస్తానని ఏనాడు చెప్పలేదు. కాని సరిగ్గా ఎన్నికల ముందు విజయ్ తన మ్యానిఫెస్టోను ప్రకటించారు. వాటి అమలుకు కనీసం 10లక్షల కోట్ల రూపాయలు అవసరమౌతాయి. అయినా ప్రకటించారు. అమలు చేస్తామని చెప్పారు. ప్రమాణ స్వీకారం రోజున ఆయన ఇచ్చిన హామీలలో ఆర్ధికపరమైన అంశాలలో ఏ ఒక్కదాని మీద సంతకం చేయలేదు. పైగా తననుంచి ఎక్కువగా ఆశించొద్దని ఒక్కమాటతో తేల్చేశారు. గత ఎన్నికల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ సరిగ్గా ఇదే చేసింది. ఆరు గ్యారెంటీలు అంటూ ఎన్నికలకు ఆరు నెలల నుంచి చెప్పడం మొదలు పెట్టారు. ముందు ఐదు గ్యారెంటీలన్నారు. తర్వాత మరో గ్యారెంటీని చేర్చారు. ఆరు గ్యారెంటీలలో మొత్తం 13 గ్యారెంటీలు చేర్చి జనం ముందుకు వచ్చారు. ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులు పంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామన్నారు. ఒకే ఒక్క గ్యారెంటీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలలో కొన్ని అమలు చేస్తున్నారు. రైతు బంధు లాంటి విషయంలో ఎన్నికల ముందు మూడు పంటలకు ఎందుకు ఇవ్వవు అని కేసిఆర్‌ను ప్రశ్నించారు. కాని ఇప్పుడు రెండున్నరేళ్లలో మూడు సార్లు ఇచ్చారు. సిఎం. రేవంత్ రెడ్డి అధికారంలోకి 100 రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామన్నారు. కాని నెల రోజుల్లోనే తాము లంకెబిందెలు వున్నాయని అనుకున్నాం. కాని ఇక్కడ కుండలు కూడా లేకుండా కేసిఆర్ దోచుకొని పోయాడని ప్రచారం మొదలపెట్టారు. ప్రజలను ఎన్నికల ముందు నమ్మించినట్లే, తర్వాత కూడా నమ్మిస్తూ కాలం గడిపేస్తున్నారు. మాకు ఐదేళ్ల కాలానికి ప్రజలు గెలిపించారు. ఇంకా సమయం వుందని దాటేస్తున్నారు. 2018 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటిస్తే, ఎలా సాధ్యమౌతుందని చెప్పిన కేసిఆర్, ఆ వెంటనే తాము ఇస్తామన్నారు. తర్వాత నిండు అసెంబ్లీలో అలాంటి హామీ ఇవ్వలేదని మాట మార్చారు. సరిగ్గా అదే సమాధానం రేవంత్ సర్కారు కూడా అసెంబ్లీ సాక్షిగా అబద్దమాడేసింది. ఆర్ధిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరుద్యోగ భృతి ఇస్తామనలేదన్నారు. ఆ హామీ ఊసు లేకుండా చేశారు. ఇలా మాయ చేయడం అలవాటు చేస్తున్నారు. జనం కూడా అలవాటు పడుతున్నారు. గతంలో ప్రశ్నించేవారు. కాని ఇప్పుడు ప్రశ్నించినా ప్రయోజనం లేదని వదిలేస్తున్నారు. మళ్లీ ఎన్నికలొచ్చినప్పుడు చూద్దామనుకుంటున్నారు. ఆనాడు మళ్లీ ఇదే హామీలను నమ్మి మోసపోవడానికి సిద్దంగా వున్నారు. ఇలా జనాన్ని నమ్మించడానికి ఏకంగా రాజకీయ వ్యూహకర్తలను ఏర్పాటు చేసుకుంటున్నారు. వారికి వందల కోట్లు చెల్లించి, ఉద్దండులైన నాయకులు కూడా వారి మీద ఆదారపడు తున్నారు. ఎన్నికల సాక్షిగా ప్రజలను మోసం చేస్తున్నారు. గెలిచి మాట తప్పుతున్నారు. ఇలాంటి పరిస్థితులను గతంలో మేధావులు నిత్యం ప్రశ్నించేవారు. కాని ఇప్పుడు గత పాలకులను నిందించిన మేధావులు సైతం ఇప్పుడు మౌనంగా వుంటున్నారు. మేదావులు కూడా మేత కోసం ఆశపడుతున్నారు. పదవులు మీద మోజు పెంచుకుంటున్నారు. ఎంత సైలెంటుగా వుంటే అంత మేలని భావిస్తున్నారు. ఏదైన పదవి ఆఖరు వరకు రాకపోదా? అని ఎదురుచూస్తున్నారు. గతంలో మాత్రం ప్రజలు ఏ నాయకుడిని ఎన్నుకోవాలో? ఎలాంటి అర్హతలు వున్న నాయకులను ఎన్నుకోవాలన్నదానిపై ప్రజల్లో చైతన్యం కల్పించేవారు. కాని ఇప్పుడు ఆ మేధావులే తమ స్వార్థం కోసం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. మేధావులు కూడా పార్టీ పరంగా చీలిపోతున్నారు. మేదావులకు ఏ పార్టీతో సంబంధం వుండకపోయేది. ఇప్పుడు ఏ మేధావి ఏ పార్టీకి కొమ్ము కాస్తున్నాడో అనేది కూడా తెలిసిపోతోంది. వాళ్లు కూడా ముసుగు తీసేసుకుంటున్నారు. పార్టీలకు వంత పాడుతున్నారు. ఇక మీడియా సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎవరు ఎంత తూకం చెల్లిస్తారని చూస్తున్నారు. ప్రకటనలు ఎవరు దండిగా ఇస్తే వారి వార్తలు వండి వారుస్తున్నారు. జనాన్ని నమ్మిస్తున్నారు. ఇలా అన్ని వ్యవస్థలు దిగజారి పోతున్నాయి. అబద్దాలు రాజ్యమేలేలా చేస్తున్నాయి. అందుకే అలవి కాని హామీలు ఇచ్చిన పార్టీలు గెలుస్తున్నాయి. హామీలు ఇవ్వని పార్టీలు అసమర్థ పార్టీలుగా మారిపోతున్నాయి. హామీలకు చట్టబద్దతలేదు. రాజ్యాంగ బద్దత అసలే లేదు. కాదు కూడా!! అదంతే జనమింతే!!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు ముందు ముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444
22ND ANNIVERSARY

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




# "నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# మైండ్ డైట్‌తో జీవనశైలి వ్యాధులకు చెక్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆధునిక జీవనశైలితో వ్యాధుల ముప్పు పెరిగిపోతుండటంతో పెద్దసంఖ్యలో ప్రజలు తమ ఆరోగ్య అలవాట్లను (Health Tips) మార్చుకుంటూ కఠిన ఆహార నియమాలు, డైట్ ప్లాన్‌లను అనుసరిస్తున్నారు. కీటో నుంచి డ్యాష్, మైండ్, మెడిటేర్రేనియన్ వంటి ఎన్నో డైట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్కరి ఫిట్‌నెస్ లక్ష్యాలు, ఆరోగ్యపరమైన అంశాల ఆధారంగా ఒక్కో డైట్ ప్లాన్ అనుసరించాల్సి ఉంటుంది. ప్రతి డైట్ ప్లాన్‌కూ ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలూ ఉండటంతో పలువరు తరచూ తమ డైట్ ప్లాన్‌లను మార్చుతుంటారు.

ఇక హృద్రోగం నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వరకూ పలు వ్యాధులను నివారించడంతో పాటు నియంత్రించే శక్తి కలిగిన డైట్‌గా మైండ్ డైట్ ప్రాచుర్యం పొందుతోంది. మెడిటెర్రేనియన్, డ్యాష్ డైట్లను మేళవిస్తూ కొన్ని మార్పులతో మైండ్ డైట్ ముందుకొచ్చింది. ఈ డైట్ ప్లాన్ ప్రధానంగా మొక్కల ఆధారిత ఆహారంతో డిజైన్ చేయబడింది. ఈ డైట్‌లో జంతు సంబంధ ఆహారాన్ని పరిమితం చేయడం, సంతృప్త కొవ్వులు, అదనపు చక్కెరలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి. ఇక మైండ్ డైట్ ప్రధానంగా బరువు తగ్గడంపై కాకుండా గుండె ఆరోగ్యం, మధుమేహం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఫోకస్ చేస్తుంది. నిర్ధిష్ట క్యాన్సర్ల నివారణకు మైండ్ డైట్ ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైండ్ డైట్‌లో మనం తీసుకునే ఆహారం మితంగా ఉండటంపై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. మైండ్ డైట్‌ను అనుసరించడంతో శరీరంలో వాపు ప్రక్రియను నివారించవచ్చు. ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, ఫైటో కెమికల్స్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన ప్లాంట్ బేస్డ్ ఆహారంతో హృద్రోగాల ముప్పు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ కూడా తగ్గడంతో పాటు మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.

# పచ్చికొబ్బరి చేసేమేలు తెలుసా..?



పచ్చి కొబ్బరి..! కొంతమంది ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ, నిపుణులు మాత్రం పచ్చి కొబ్బరితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్ గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ, జుట్టు సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. మరి పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఒకసారి తెలుసుకుందామా..?

రోగ నిరోధక శక్తి
పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్
పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణ శక్తి
పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### అదుపులో థైరాయిడ్
చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

### మెదడు ఆరోగ్యం
తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు
ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

### చర్మం, కేశాల ఆరోగ్యం
పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలడం ఆగిపోతుంది.

# ఉపవాస వేళ ఇలా చేస్తే ఆరోగ్యకరం..!





**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
రోజు ఉపవాసం ఉండే భక్తులు కొన్ని సూచనలు పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం ద్వారా శరీరం డీటాక్సిఫికేషన్ అవడంతో పాటు బరువు పెరగకుండా చూసుకోవడం, జీవక్రియల వేగం పెరగడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే ఆరోగ్యపరమైన సమస్యలు దరిచేరకుండా ఉపవాసం చేయడం మేలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పండుగల సమయంలో ఉపవాస వేళ ఎంపిక చేసుకునే ఆహార పదార్ధాల విషయంలో జాగ్రత్త వహించాలి.

ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఉపవాస దీక్షకు ముందు ఉపవాసం ముగిసిన తర్వాత తీసుకోవాలి. ఎనర్జీని రోజంతా కొనసాగించేందుకు బాదం, పనీర్, కర్డ్, నట్స్ వంటివి తీసుకోవాలి. బాదంలో ప్రతి 30 గ్రాముల్లో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇవి ట్రాన్స్‌ఫాట్స్ లేకుండా, ఆరోగ్యకర మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులను కలిగిఉంటాయి. బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు చర్మం మెరిసేందుకు, మధుమేహ నియంత్రణకు మేలు చేస్తాయి.

ఉపవాసం విరమించే క్రమంలో ముందుగా నీరు తీసుకుని ఆపై తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండుగ వేళ స్వీట్లు అతిగా తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ముప్పు ఉండటంతో డేట్స్ వంటి సహజమైన స్వీటెనర్స్ తీసుకోవడం మేలు. ఉపవాసం ఉండే సమయంలో శరీ
శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. తగినంత నీరు తరచూ తీసుకోవాలి.

# అరటి ఆకుల్లో భోజనం చేస్తే శరీరానికి ఎంత మేలంటే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
అరటి ఆకుల్లో భోజనం చేయడం భారతీయుల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఆధునిక బిజీ లైఫ్‌లో అరిటాకు భోజనాలు అరుదైనా ఇప్పటికీ పల్లెల్లో, పండుగలు, శుభకార్యాల్లో అరటి ఆకుల్లో భోజనం వడ్డించడం చూస్తుంటాం. అరటి ఆకును ప్లేట్‌లా ఉపయోగిస్తూ ఆహార పదార్ధాలను వడ్డించడం దక్షిణాసియా దేశాల్లోనూ సంప్రదాయంగా వస్తోంది. అరటి ఆకులు సహజసిద్ధమైనవే కాకుండా బయోడీగ్రేడబుల్, విస్తృతంగా అందుబాటులో ఉండటం, పర్యావరణహితమైనవి కావడంతో వీటి వాడకం మేలైనదని నిపుణులు చెబుతున్నారు.

అంతేకాకుండా అరటి ఆకులు వాటర్ ప్రూఫ్ కావడంతో వీటిలో భోజనం చేయడం సౌకర్యవంతంగా ఉంటుంది. అరటి ఆకులో భోజనం చేయడం వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. ఇక అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా ప్రయోజనాలను పరిశీలిస్తే అరటి ఆకులు సహజమైన డిస్‌ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియా నశించేలా చేస్తాయి.

అరటి ఆకుల్లో పాలీపెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే



ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు. అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీపెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి.

# హెల్దీ పావ్‌బాజీ ఇలా ట్రై చేయండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
పావ్‌బాజీ అంటే పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు. అయితే ఇందులో వెన్న అధికంగా వాడటంతో పోషకాహార విలువల పరంగా దీనికి తక్కువ రేటింగ్ ఇస్తారు. దీన్ని తరచూ తింటే బరువు పెరగడం నుంచి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

అలాగని మన ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా పక్కనపెట్టాల్సిన పనిలేదు. ఎప్పుడైనా ఒకసారి పావ్‌బాజీని ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఇంట్లోనే పావ్‌బాజీని తయారుచేసుకుని తీసుకుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఎంచక్కా తినేయవచ్చు. రుచితో రాజీపడకుండానే పావ్‌బాజీని ఆరోగ్యకరమైన స్నాక్‌గా మనం ప్రిపేర్ చేసుకోవచ్చు.

స్ట్రీట్‌ఫుడ్‌లో పావ్‌బాజీ తయారీలో అధికంగా నెయ్యి, వెన్న వాడుతుంటారు. వీటిలో ఉండే అనారోగ్యకర కొవ్వులు శరీరానికి హాని చేస్తాయి. మైదాతో దీన్ని చేయడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడం, బరువు పెరగడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ టేస్టీ స్నాక్‌గా పావ్‌బాజీని ఇంట్లోనే ఇలా తయారుచేసుకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఫేవరెట్ స్నాక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.



**వెన్న వాడకాన్ని తగ్గించాలి**
**అధికంగా కూరగాయల వాడకం**
**మైదా బదులు గోధుమ పిండితో పావ్స్**
**ఉప్పు వాడకం తగ్గించాలి**
**సలాడ్‌తో కలిపి సర్వ్ చేయాలి**

# ఈ ఆహారంతో ఒత్తైన జుట్టు మీ సొంతం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆరోగ్యకరమైన ఒత్తైన వెంట్రుకలు కావాలని కోరుకోని వారుండరు. కొందరికి సహజంగా ఒత్తైన జుట్టు వస్తే మరికొందరు అందుకోసం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. కేశ సంపద పెంచుకునేందుకు చాలామంది కేశ సంరక్షణ ప్రోడక్ట్స్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేస్తుంటారు.

అయితే కృత్రిమ ప్రోడక్ట్స్‌ను వాడటం కంటే సహజ ఉత్పత్తులు, పదార్ధాలతో ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్ధాలతో మన వెంట్రుకల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. గుడ్ల నుంచి తృణధాన్యాలు, పాలకూర వంటి ఎన్నో ఫుడ్స్ కేశ సంరక్షణకు ఉపయోగపడతాయి. ఎగ్స్ ఆరోగ్యకరమైన కేశ సంపదను సమకూరుస్తాయి. ఎగ్స్‌లో ఉండే విటమిన్ ఏ, ఈ, బయోటిన్, ఫోలేట్ ఒత్తైన జుట్టుతో మెరిసేలా చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం, లేదా హెయిర్ మాస్క్‌లా వాటిని అప్లై చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఒత్తైన కేశాలను పొందాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలాంటే..



ఎగ్స్
నట్స్
పాలకూర
ఉసిరి
డైరీ ప్రోడక్ట్స్

# మొక్కల ఆధారిత డైట్‌ను ఇలా సెట్ చేసుకోండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
ప్లాంట్ బేస్డ్ డైట్ పేరుకు తగ్గట్టే మొక్కల నుంచి సేకరించిన ఆహారం ఆరోగ్యానికి మేలైనదని పలువురు ఈ డైట్‌ను ఫాలో అవుతుంటారు. మాంసం, పౌల్ట్రీ, డైరీ ఉత్పత్తులను పక్కనపెట్టి మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకునే వారు పెరుగుతున్నారు. ఈ తరహా ఆహార నియమాలను అనుసరించేవారు వారానికి తగిన ప్రణాళికతో ముందుకెళితే ఆహార పదార్ధాల ఎంపిక సులువవుతుంది.

వీక్లీ మీల్ ప్లాన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా అవసరమైన పదార్ధాలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. వారంలో ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కు ఏమేం తీసుకోవాలో ఎంపిక చేసుకోవడం మేలు. ఈ క్రమంలో పలు రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, మొక్కల ఆధారిత ప్రొటీన్లను భాగం చేసుకోవాలి. వారానికి సరిపడా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు లిస్ట్ తయారుచేసుకోవాలి.



తాజా సరుకులను, తోఫు, లెంటిల్స్, నట్స్ వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను సిద్ధం చేసుకోవాలి. ఇక ప్రాసెస్డ్ ఫుడ్ స్థానంలో పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, నట్స్, సీడ్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు తీసుకునే మొక్కల ఆధారిత ఆహారంలో శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉండేలా చూసుకోవాలి.

# లెమన్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేసినా పరిమితి మించితే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తీసుకుంటే బరువు తగ్గడం, జీర్ణవ్యవస్థ మెరుగవడం నుంచి విటమిన్ సీ అందడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజాలు ఉన్నాయని చెబుతుంటారు. అయితే లెమన్ వాటర్‌ను మితంగా తాగుతూ ఆరోగ్య సమస్యలను బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి అనర్ధదాయకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం అతిగా తాగితే గ్యాస్, అసిడిటీ సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది ఎదురవుతుంది.

నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉండటంతో ఎక్కువగా తీసుకుంటే అసిడిటీ లెవెల్స్ పెరిగి జీర్ణసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక లెమన్ వాటర్ రుచిగా ఉన్నా పంటి ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. రోజూ నిమ్మరసం తీసుకుంటే అందులో ఉండే ఆమ్లాలు పన్నును మరింత సెన్సిటివ్‌గా మార్చుస్తాయి. ఎనామిల్‌ను కాపాడుకునేందుకు నిమ్మరసాన్ని తరచూ తీసుకోకుండా జాగ్రత్తపడాలి. లెమన్ వాటర్ తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కు లోనవదని చెబుతుంటారు. ఇది నిజమే అయినా నిమ్మరసం అధికంగా తీసుకుంటే ఇందుకు విరుద్ధమైన ఫలితాలు కనిపిస్తాయి. నిమ్మరసంలో ఉండే డీటాక్సిఫైయింగ్ పదార్ధాలతో శరీరంలో కీలక ఎలక్ట్రోలైట్స్ విసర్జించబడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక లెమన్



వాటర్‌లో ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిమ్మరసాన్ని మితంగా తీసుకుంటే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు. నిమ్మరసం తీసుకుంటే కొందరిలో అల్సర్, హార్ట్‌బర్న్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఏదైనా లెమన్ వాటర్ పూర్తి ప్రయోజనాలను పొందాలంటే పరిమిత మోతాదులో తీసుకుంటూ సమతూకం పాటించడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

# మెగ్నీషియం లోపిస్తే శరీరంలో ఏం జరుగుతుంది..

## ఈ లోపానికి చెక్ పెట్టాలంటే..!

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
సమతులాహారం లోపిస్తే శరీరం పలు వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. హైపోమెగ్నీషిమియాగా పేరొందిన మెగ్నీషియం ) లోపంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు బాధపడుతున్నారు. కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు, ఎనర్జీ ప్రొడక్షన్, ఎముకల ఆరోగ్యానికి మెగ్నీషియం తగిన మోతాదులో ఉండాలి.

మెగ్నీషియం లోపం తలెత్తితే ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట, బలహీనత, నీరసం, గుండె దడ, వాంతులు, వికారం, కుంగుబాటు, ఆస్టియోపొరోసిస్ వంటి లక్షణాలు వేధిస్తాయి. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఆహారంలో మెగ్నీషియం తీసుకోవాలి. ఇది శరీరంలో ఆమ్లాలను ప్రేరేపించి మెగ్నీషియంను శరీరం సంగ్రహించేలా చేస్తుంది. మెగ్నీషియంతో పాటు క్యాల్షియం సప్లిమెంట్లను తీసుకోవడం నిలిపివేయాలి.

తగినంత నీరు తీసుకుంటే మెగ్నీషియంతో పాటు పోషకాలను శరీరం సంగ్రహిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, విటమిన్ డీ తగినంత తీసుకోవాలి. సూర్యరశ్మి సోకేలా చూసుకోవడం ద్వారా శరీరం




మెగ్నీషియంను సంగ్రహించుకునేలా చూసుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యం బాగాఉంటే మెగ్నీషియం సహా పోషకాలను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. ప్రేవు

# పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

## కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోదీ సమీక్ష



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

### అభివృద్ధి పనులపై సమీక్ష

కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుతో పాటు వివిధ రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు.

### జాప్యాలతో ఖర్చుల పెరుగుదల

ప్రాజెక్టుల అమలులో జాప్యం వల్ల ఖర్చులు పెరగడంతో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు సకాలంలో అందడం లేదని మోదీ వ్యాఖ్యానించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

### నీటి భద్రతపై దృష్టి

నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాలపై రాష్ట్రాలు దృష్టి సారించాలని ప్రధాని సూచించారు.

### స్వచ్ఛభారత్ మిషన్‌పై సమీక్ష

'స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0' కార్యక్రమాన్ని కూడా ప్రధాని సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

### సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై సూచనలు

కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని రాష్ట్రాలకు సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

### కేంద్ర-రాష్ట్రాల సమన్వయం అవసరం

పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని ప్రధాని మోదీ సూచించారు.

# ఎన్టీఆర్‌కు ప్రధాని మోదీ నివాళి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ప్రత్యేక పోస్టు చేశారు.

### ప్రజా సంక్షేమానికి ఎన్టీఆర్ అంకితభావం

"మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలు, అణగారిన వర్గాలకు గౌరవం కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### సినీ రంగానికి చిరస్మరణీయ సేవలు

చలనచిత్ర రంగానికి ఎన్టీఆర్ అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉంటాయని ప్రధాని అన్నారు. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు.

### ఎన్టీఆర్ కలల సాధనకు కట్టుబాటు

తన మిత్రుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్టీఆర్ కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉందని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.

ములుగు జిల్లా , నేటిధాత్రి:
ములుగు, మే 28: తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలో..... టిటిడిపి ములుగు మండల అధ్యక్షుడు యం.ఏ. సలీమ్ అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.
యం.ఏ. సలీమ్ మాట్లాడుతూ..... తెలుగు జాతి గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలో తన అపూర్వ నటనతో కోట్లాది అభిమానుల మనసులు గెలుచుకున్న ఆయన, రాజకీయ రంగంలో పేద ప్రజల సంక్షేమం కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదలకు గృహాల నిర్మాణం, మహిళలకు ఆస్తి హక్కు వంటి పథకాలు, ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి చిరస్మరణీయుడిగా నిలిచారని పేర్కొన్నారు.
సమాజంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. యువత ఆయన ఆశయాలను



ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో టిటిడిపి జిల్లా నాయకులు ధరావత్ దేవనాయక్, మండల కార్యదర్శి కోల సదానందం, యం.ఏ. రహీమ్, యాసం అయిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ రీటెస్ట్

- పకడ్బందీ చర్యలకు దిగిన కేంద్ర ప్రభుత్వం
- ప్రతి దశను నిశితంగా పరిశీలిస్తున్న పీఎంఓ
- 23 లక్షల మంది విద్యార్థులు హాజరు కానున్న పరీక్ష

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారం తర్వాత కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మే 3న నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేసిన అనంతరం, జూన్ 21న రీటెస్ట్ నిర్వహించాలని కేంద్ర విద్యాశాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి ఎలాంటి లోపాలు, అవకతవకలు చోటుచేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.

### పీఎంఓ నేరుగా పర్యవేక్షణ

ఈసారి నిర్వహించనున్న నీట్ రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) నేరుగా పర్యవేక్షిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పరీక్ష నిర్వహణలో పారదర్శకత, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం.

### రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం

ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలోని తన నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీట్ రీటెస్ట్ సందర్భంగా ఎలాంటి అక్రమాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.



### సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన భద్రతా చర్యలు, సాంకేతిక పర్యవేక్షణ, ప్రశ్నపత్రాల రవాణా విధానాలపై సమగ్ర సమీక్ష చేపట్టినట్లు తెలుస్తోంది.

### ప్రతి దశపై కట్టుదిట్టమైన నిఘా

పరీక్ష పత్రాల తయారీ నుంచి ప్రింటింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్షా కేంద్రాలకు చేరవేత వరకు ప్రతి దశను పీఎంఓ నిశితంగా పర్యవేక్షించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రశ్నపత్రాల భద్రత కోసం ప్రత్యేక వ్యవస్థను అమలు చేస్తున్నట్లు సమాచారం.

### ప్రతి అప్‌డేట్ తెలుసుకుంటున్న ప్రధాని

నీట్ రీటెస్ట్‌కు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిగతంగా తెలుసుకుంటున్నారని కేంద్ర వర్గాలు పేర్కొన్నాయి. ఈసారి ఎలాంటి వివాదాలకు తావులేకుండా పరీక్ష నిర్వహించాలనే దృఢ సంకల్పంతో కేంద్రం ముందుకు సాగుతోందని సమాచారం.

### 23 లక్షల మంది విద్యార్థులకు కీలక పరీక్ష

**దేశవ్యాప్తంగా సుమారు 23 లక్షల మంది విద్యార్థులు ఈ రీటెస్ట్‌కు హాజరుకానున్నారు. వైద్య విద్యలో ప్రవేశాలకు కీలకమైన ఈ పరీక్షపై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. గతంలో చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో ఈసారి పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా ప్రత్యేక దృష్టి నెలకొంది.**

### పారదర్శకతే లక్ష్యం

పరీక్షల నిర్వహణలో విశ్వసనీయతను కాపాడటం, విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంపొందించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొంటున్నారు. ఎలాంటి లోపాలకు అవకాశం లేకుండా అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో నీట్ రీటెస్ట్ నిర్వహించేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి.

# ఘనంగా 'వీర్' వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా,
తొర్రూరు, నేటిధాత్రి:
కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో 'వీర్' వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి వేడుకలను బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించినట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ తెలిపారు.
ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేశ స్వేచ్ఛ కోసం అహర్నిశలు పోరాడిన మహా దేశభక్తుడు, విప్లవకారుడు 'వీర్' వినాయక్ దామోదర్ సావర్కర్ అని కొనియాడారు. సావర్కర్ జయంతి వేడుకలను నిర్వహించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని



పేర్కొన్నారు.
1883 మే 28న మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో జన్మించిన సావర్కర్ చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలను అలవర్చుకున్నారని తెలిపారు. పూణెలో విద్యాభ్యాసం చేస్తున్న రోజుల్లోనే 'అభినవ్ భారత్' అనే విప్లవ సంస్థను స్థాపించి, విదేశీ వస్తువుల బహిష్కరణకు పిలుపునిచ్చిన తొలి నాయకుడిగా చరిత్రలో నిలిచారని వివరించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు శ్రీకాంత్, వెంకటేష్, మధు, నగేష్ పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు వెన్నెల, మహిక, స్రావంతి, మహేశ్వరి తదితరులు హాజరై సావర్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిన ఘనత మాది

- పొంగులేటి సవాల్‌పై కేటీఆర్ ఘాటు ప్రతిసవాల్
- 20 లక్షల ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడగాలంటూ డిమాండ్
- కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ ఫైర్

హైదరాబాద్, నేటిధాత్రి:
సవాళ్లు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీఆర్ ఘాటుగా స్పందించారు.

### ఆత్మగౌరవ గృహాలు నిర్మించిన పార్టీ బీఆర్ఎస్

"ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం" అని కేటీఆర్ పేర్కొన్నారు. తాము డబ్బా ఇళ్లు నిర్మించలేదని, ప్రజలకు గౌరవప్రదమైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించామని తెలిపారు.

### మాట నిలబెట్టుకునే దమ్ముందా?

20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిన తర్వాతే ఓట్లు అడుగుతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, ఆ మాటకు కట్టుబడి ఉండాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. "శపథాలు చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి" అంటూ మంత్రి పొంగులేటికి ప్రతిసవాల్ విసిరారు.



### లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఘనత

హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేటీఆర్ గుర్తుచేశారు. "రూ.70 వేలతో అగ్గిపెట్టెలాంటి ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు ఏడు ఇందిరమ్మ ఇళ్లతో సమానం" అని వ్యాఖ్యానించారు.

### ఇళ్ల కూల్చివేతలపై మండిపాటు

ప్రస్తుత ప్రభుత్వం వీకెండ్‌ల్లో ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండున్నరేళ్లలో నగరంలో నిర్మించిన ఇళ్లు ఎన్ని? కూల్చివేసిన ఇళ్లు ఎన్ని? అనే అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### 420 హామీలపై విమర్శలు

"మీరు ఎన్ని ప్రగల్భాలు పలికినా.. ఎన్ని డైవర్షన్ డ్రామాలు ఆడినా.. 420 హామీల ఎన్నికల మోసాన్ని ప్రజల ముందుంచకుండా వదిలిపెట్టం" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

మాస్కో, నేటిధాత్రి:
రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి కొనసాగుతున్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఐదు లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు బ్రిటన్ నిఘా వర్గాలు అంచనా వేశాయి.

### భారీ ప్రాణనష్టం

మరోవైపు యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తమ దేశానికి చెందిన 55 వేల మంది సైనికులు మృతిచెందినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ ఈ ఏడాది ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగినప్పటికీ, వాస్తవ సంఖ్యలను రెండు దేశాలు పూర్తిగా వెల్లడించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### డాన్‌బాస్ ప్రాంతంలో తీవ్ర పోరాటం

గత నాలుగేళ్లుగా డాన్‌బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా దశలవారీగా సైన్యాన్ని మోహరించింది. కొత్తగా నియమించుకున్న సైనికులతో పాటు జైళ్ల నుంచి తీసుకున్న ఖైదీలను కూడా యుద్ధరంగంలో వినియోగించినట్లు సమాచారం. వీరికి సరైన శిక్షణ లేకపోవడం వల్ల భారీ ప్రాణనష్టం సంభవిస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### అమెరికా ఆయుధాలతో ఉక్రెయిన్ ప్రతిఘటన

అమెరికా, దాని మిత్రదేశాలు అందజేస్తున్న అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫిరంగులు, డ్రోన్‌లను ఉక్రెయిన్ సమర్థంగా వినియోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ సైన్యం దాడులు నిర్వహిస్తోంది. దీంతో రష్యాకు మరింత నష్టం వాటిల్లుతున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి.

### రక్షణ వ్యవస్థలో లోపాలు

ఈ దాడులను ఎదుర్కొనేలా సుశిక్షితులైన సైనికులను సమకూర్చడంలో రష్యా విఫలమవుతోందని బ్రిటన్ నిఘా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. విధుల్లో ఉన్న సైనికులకు తగిన రక్షణ పరికరాలు, సదుపాయాలు కల్పించలేకపోవడం కూడా భారీ ప్రాణనష్టానికి కారణమవుతోందని విశ్లేషణలు చెబుతున్నాయి.

### యువతకు భారీ ప్రోత్సాహకాలు

ఇదిలా ఉండగా, సైన్యంలో యువతను ఆకర్షించేందుకు రష్యా ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలను ప్రకటిస్తోంది. రక్షణ శాఖతో ఒప్పందం కుదుర్చుకునే యువకులు, వారి కుటుంబాలకు ఉన్న రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ వరకు (సుమారు రూ.1.33 కోట్లు) మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది.
కొత్తగా సైన్యంలో చేరే వారు కనీసం ఏడాది పాటు సేవలందిస్తామని అంగీకరించాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వెలువడ్డాయి.

# తమిళ రాజకీయాల్లో విజయ్ ఎత్తులు

## ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టే వ్యూహంలో టీవీకే అధినేత



డెస్క్ నేటిధాత్రి:
తమిళనాడు రాజకీయాలు ప్రస్తుతం రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. టీవీకే అధినేత, ముఖ్యమంత్రి విజయ్ రాజకీయంగా కొత్త ఎత్తుగడలు వేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. మద్దతు ఇచ్చిన అన్నాడీఎంకే చీలిక వర్గ ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి వైపు చేరుతున్నారనే ప్రచారం ఒకవైపు సాగుతుండగా, మరోవైపు "మేమంతా విజయ్ వెంటే" అంటూ కొందరు ఎమ్మెల్యేలు ప్రకటించడం రాజకీయాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

### స్టాలిన్ వ్యాఖ్యలు రాజకీయ వేడి

డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ ఇప్పటికే విజయ్ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "ఈ ప్రభుత్వం ఎక్కువకాలం నిలవదు" అంటూ చేసిన వ్యాఖ్యలు తమిళ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. మరో సందర్భంలో "అధికారంలో ఉన్నది మన ప్రభుత్వమే" అంటూ పార్టీ శ్రేణులకు స్టాలిన్ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యాఖ్యలను బట్టి టీవీకే ప్రభుత్వంపై డీఎంకే ప్రభావం చూపించే ప్రయత్నం జరుగుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### మద్దతు పార్టీలతో తలనొప్పి

ప్రస్తుతం కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీల మద్దతుతో విజయ్ ప్రభుత్వం కొనసాగుతోంది. అయితే కొద్ది సీట్ల మద్దతుపైనే ఆధారపడాల్సి రావడం భవిష్యత్తులో సమస్యగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. చిన్నపార్టీల కోరికలు, మంత్రి పదవుల డిమాండ్లు సీఎం విజయ్‌కు తలనొప్పిగా మారవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### సొంత బలం పెంచుకునే దిశగా విజయ్

ఈ పరిస్థితుల్లో ఇతర పార్టీల మద్దతుపై ఆధారపడకుండా సొంత బలం పెంచుకోవాలని విజయ్ వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల అన్నాడీఎంకేకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి టీవీకేలో చేరడం దీనికి నిదర్శనంగా భావిస్తున్నారు. ఉప ఎన్నికల్లో వీరు టీవీకే గుర్తుపై గెలిస్తే పార్టీ బలం మరింత పెరిగే అవకాశముంది. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి టీవీకేలో చేర్పించి తిరిగి ఎన్నికల్లో గెలిపించుకోవాలన్న వ్యూహంలో విజయ్ ఉన్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

### మంత్రి పదవులపై అసంతృప్తి

అన్నాడీఎంకే చీలిక వర్గం నుంచి మద్దతిచ్చిన కొందరు ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశించినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మంత్రివర్గ విస్తరణలో వారికి అవకాశం లేకపోవడం అసంతృప్తికి దారితీసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌కు ఇద్దరికి, డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకే పార్టీలకు ఒక్కో మంత్రి పదవి దక్కడంతో అన్నాడీఎంకే వర్గం అసంతృప్తిగా ఉందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

### అసెంబ్లీలో అనూహ్య బలం

ఇటీవల అసెంబ్లీలో జరిగిన బలప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. మొత్తం 144 మంది ఎమ్మెల్యేల మద్దతు లభించడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేసింది. టీవీకేకు సొంతంగా 107 స్థానాలు ఉండగా, కాంగ్రెస్‌కు చెందిన 5 మంది, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాల్లో గెలిస్తే టీవీకే బలం 118కు చేరే అవకాశముంది. ఇదే మ్యాజిక్ ఫిగర్ కావడంతో విజయ్ వ్యూహం ఇప్పుడు ఉప ఎన్నికలపైనే కేంద్రీకృతమైందని తెలుస్తోంది.

### ఉప ఎన్నికలపై టీవీకే దృష్టి

రాజీనామా చేసిన ఎమ్మెల్యేల స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించుకోవాలని పార్టీ ప్రణాళిక రూపొందిస్తోంది. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం (ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం వంటి నియోజకవర్గాల్లో టీవీకేకు భారీ మద్దతు లభించే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు.
తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గంలో విజయ్ గత ఎన్నికల్లో 91,381 ఓట్లు సాధించి డీఎంకేపై 27,416 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఇప్పుడు అన్నాడీఎంకే చీలిక వర్గ మద్దతు కూడా లభిస్తే లక్ష ఓట్లు దాటే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ద్రవిడ పార్టీలకు సవాల్

టీవీకే బలపడితే డీఎంకే, అన్నాడీఎంకే వంటి సంప్రదాయ ద్రవిడ పార్టీలకు భవిష్యత్తులో పెద్ద సవాల్‌గా మారే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. సొంత బలం పెంచుకుని ఇతర పార్టీల మద్దతు లేకుండానే స్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే విజయ్ లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ పెంచుకుంటూనే, రాజకీయంగా వ్యూహాత్మక అడుగులు వేస్తూ టీవీకేను తమిళనాడులో ప్రధాన శక్తిగా నిలబెట్టేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# తెలంగాణకు చల్లని కబురు

## రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం

హైదరాబాద్, నేటిధాత్రి:
తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ మరో రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశముందని వెల్లడించింది.

### రాష్ట్రవ్యాప్తంగా వర్షాల సూచన

రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాబోయే మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

### ముందుగా పెరగనున్న ఉష్ణోగ్రతలు

అయితే రుతుపవనాలు పూర్తిగా విస్తరించకముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### ఉత్తర తెలంగాణలో వడగాలుల తీవ్రత

ప్రత్యేకంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.

### ప్రజలకు జాగ్రత్తల సూచనలు

రుతుపవనాలు పూర్తిగా రాష్ట్రంలోకి ప్రవేశించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో ఎండ తీవ్రత దృష్ట్యా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999